# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :450 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 సోమవారం02 సెప్టెంబర్2024

Digital Edition







# సీఎంకు ఫోన్ చేసిన ప్రధానమంత్రి

**ప్రజా గొంతుక డెస్క్**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫోన్ చేశారు. రాష్ట్రంలో వర్షాలు వరద పరిస్థితులను, జరిగిన నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలు జిల్లాల్లో భారీ వర్షం.. వరదతో వాటిల్లిన నష్టం ప్రాథమిక వివరాలను సీఎం ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు.ప్రజలకు ఇబ్బంది లేకుండా, ప్రాణ నష్టం జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుందని, తక్షణ సహాయక చర్యలు చేపట్టామని, ఖమ్మం జిల్లాలో ఎక్కువ నష్టం సంభవించిందని ప్రధానమంత్రికి ముఖ్యమంత్రి తెలియజేశారు.

కేంద్ర ప్రభుత్వం తరఫున సహాయం అందిస్తామని, ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ సేవలు అందించే హెలికాప్టర్లను తెలంగాణకు పంపిస్తామని ప్రధానమంత్రి హామీ ఇచ్చారు. ప్రాణ నష్టం జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగాన్ని మోదీ అభినందించారు.

# విశాఖపట్నం నుంచి ఖమ్మం కు హెలికాప్టర్

**ప్రజా గొంతుక డెస్క్**



తెలంగాణ రాష్ట్రంలో నిన్నటి నుండి భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో సహాయక చర్యల కోసం విశాఖపట్నం నుంచి ఖమ్మం కు హెలికాప్టర్ తెప్పించడానికి ప్రయత్నం చేస్తున్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.ఖమ్మం జిల్లాలో మున్నేరు వాగు వరద ఉధృతి వల్ల ఖమ్మం పట్టణం ప్రకాష్ నగర్, తీర్థాల, వాల్యతండా లో కొంతమంది చిక్కుకుపోయారు. వారిని రక్షించడానికి సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. అయితే మొదట హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ పంపించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో ఫోన్లో మాట్లాడి చెప్పారు.కానీ హైదరాబాదులో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో హెలికాప్టర్ రావడానికి అనుకూలంగా పరిస్థితులు లేవు. ఇందువల్ల విశాఖపట్నం హెలికాప్టర్ నుంచి తెప్పించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఈ విషయం పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉన్నత అధికారులతో భట్టి విక్రమార్క ఫోన్లో మాట్లాడారు.

# ఇరిగేషన్ శాఖ అధికారులకు సీఎం కీలక ఆదేశాలు

**ప్రజా గొంతుక డెస్క్**




తెలుగు రాష్ట్రాలను భారీ వర్షాలు దంచికొడుతున్నాయి. వరదలు ముంచెత్తున్నాయి. దాదాపు చెరువులన్నీ నిండిపోగా.. నదులు, వాగులు, వంకలు వరదలతో ఉప్పొంగుతున్నాయి. ముఖ్యంగా తెలంగాణలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో వరద పరిస్థితులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షించారు.తెలుగు రాష్ట్రాలను భారీ వర్షాలుదంచికొడుతున్నాయి. వరదలు ముంచెత్తున్నాయి. దాదాపు చెరువులన్నీ నిండిపోగా.. నదులు, వాగులు, వంకలు వరదలతో ఉప్పొంగుతున్నాయి. ముఖ్యంగా తెలంగాణలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో వరద పరిస్థితులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షించారు. భారీ వర్షాలతో వచ్చిన వరద నీటిని వృథా చేయకుండా భవిష్యత్తు అవసరాలకువినియోగించుకోవాలంటూ ఇరిగేషన్ అధికారులను సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ ఆదేశించారు. ప్రాజెక్టుల పరిధిలోని రిజర్వాయర్లు, చెరువులు కుంటల్లో నీటిని నిల్వ చేయాలని సూచన చేశారు.ఎగువన కురిసిన వర్షాలతో పాటు కడెం నుంచి వస్తున్న వరదతో పెద్దపల్లి జిల్లాలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెకు నిండింది. దీంతో ఎల్లంపల్లి గేట్లు ఎత్తి నీటిని గోదావరిలోకి వదులుతున్నారు. మరోవైపు ఎల్లంపల్లికి వచ్చిన వరద నీటిని వీలైనంత మేరకు లిఫ్ట్ చేయాలని, రోజుకు ఒక టీఎంసీ తగ్గకుండా డ్రా చేయాలని అధికారులు ఆదేశించారు. నంది, గాయత్రి పంప్ హౌస్ల ద్వారా లిఫ్ట్ చేసి రిజర్వాయర్లు నింపాలని ముఖ్యమంత్రి రేవంత్ సూచించారు. మిడ్ మానేరు, లోయర్ మానేరు డ్యామ్తో పాటు రంగనాయక్ సాగర్, మల్లన్న సాగర్ వరకు జలాశయాల్లోకి ఏకధాటిగా నీటిని లిఫ్ట్ చేయాలని ఆదేశించారు.

# వర్షాలు, వరదలపై హోం మంత్రి అనిత సమీక్ష..

## అధికారులకు కీలక ఆదేశాలు జారీ!

**ప్రజా గొంతుక డెస్క్**



ఏడు జిల్లాల్లోని 22 ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు.. మొత్తం ఎన్ డి ఆర్ ఎఫ్ ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలతో సహాయక చర్యలు చేపడుతున్నాయి. అత్యవసర పరిస్థితుల కోసం ప్రభుత్వం సహాయక బోట్లు.. ఓ హెలీకాప్టర్ కూడా సిద్ధం చేసి ఉంచినట్టుగావెల్లడించారు.బంగాళఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా గత రెండు మూడు రోజులుగా ఏపీలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. విజయవాడలో గత 30 ఏళ్లలో ఎన్నడూ చూడనంతగా ఈసారి వర్షం కురిసింది. అయితే వర్షాలు, వరదల పై ఏపీ హోంమంత్రి అనిత సమీక్ష నిర్వహించారు. భారీ వర్షాల కారణంగా రాష్ట్రం మొత్తం మీద 294% గ్రామాలు ముంపు బారిన పడ్డాయని తెలిపారు. ముంపు ప్రభావిత ప్రాంతాలకు చెందిన ప్రజలు 13, 227 మందిని పునరావాస శిభిరాలకు తరలించామని తరలించామని రాష్ట్ర హోం మంత్రి అనిత వివరించారు.

# భద్రతా సిబ్బంది వద్దన్నా బోటులో వెళ్లిన సీఎం

**ప్రజా గొంతుక డెస్క్**



విజయవాడ నగరంలో ఇలాంటి విపత్తును ఎప్పుడూ చూడలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. బోటులో వెళ్లి సింగ్నగర్, తదితర వరద ప్రాంతాలను చంద్రబాబు పరిశీలించారు. భద్రతా సిబ్బంది వద్దంటున్నా వినకుండా సీఎం బోటులో వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించారు. సింగ్నగర్ గండి పూడ్చడంపై అధికారులతో మాట్లాడారు. బాధితులందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు."బాధితుల ఇబ్బందులను దగ్గరుండి చూశా. వరదనీరు తగ్గే వరకు పరిస్థితి పర్యవేక్షిస్తా. బాధితులకు వెంటనే ఆహారం, తాగునీరు అందిస్తాం. ఆరోగ్యం బాగాలేని వారిని ఆసుపత్రులకు తరలిస్తాం. సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు మీ దగ్గర్లోనే ఉంటా" అని బాధితులకు భరోసా కల్పించారు.

# భావోద్వేగానికి గురైన మంత్రి పొంగులేటి

**ప్రజా గొంతుక డెస్క్**



తెలంగాణ రాష్ట్రంలో ఎడతెరపి లేకుండా వర్షాలు పడుతున్నాయి. అన్ని జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. కుండపోత వానతో చెరువుల నిండిపోయాయి. వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. హైదరాబాద్ పరిధిలోని అన్ని చెరువులూ నిండు కుండల్లా మారిపోయాయి. పలుచోట్ల వర్ష సంబంధ ఘటనల్లో మరణాలు కూడా సంభవిస్తున్నాయి. అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉన్నప్పటికీ కొన్ని ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలోనే రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియా సమావేశంలో భావోద్వేగానికి గురయ్యారు.పాలేరు అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. తన నియోజకవర్గంలో యాకూబ్ అనే ఇటుకలు తయారు చేసే కూలీ కుటుంబం వరదలో కొట్టుకుపోయిందన్నారు. ఈ ఘటనను వివరిస్తూ భావోద్వేగానికి గురయ్యారు. రెస్క్యూ టీం ఎంతో శ్రమకోర్చి వారిని కాపాడే ప్రయత్నాలు చేసిందని వివరించారు. యాకూబ్ కొడుకును మాత్రమే టీం కాపాడగలిగిందని తెలిపారు. మిగిలిన సభ్యులు కూడా రెస్క్యూ టీంకు దొరకాలని భగవంతుడిని ప్రార్థించారు.

వారిని కాపాడటానికి తాను హెలికాప్టర్ కోసం కూడా ప్రయత్నించానని, కానీ, వాతావరణం సహకరించని కారణంగా ఆ ప్రయత్నం సఫలం కాలేదని తెలిపారు. ఈ వివరాలు చెబుతూ మంత్రి పొంగులేటి భావోద్వేగానికి గురయ్యారు. మీడియా సమావేశంలోనే కంటతడి పెట్టుకున్నారు. వారికి లైఫ్ జాకెట్స్ ఉన్నాయని, కాబట్టి, వారు దొరికే అవకాశాలు ఉన్నాయని, దొరకాలనే తాను భగవంతుడిని ప్రార్థిస్తున్నానని తెలిపారు. వారితో మాట్లాడినప్పుడు ఆ తల్లి రోధించిందని చెప్పారు. తాము మరికాసేపట్లో చావబోతున్నామనే బాధ వారి గొంతులో వినిపించిందని, ఆ బాధ వర్ణనాతీతమని కంటతడి పెట్టుకున్నారు.

# అవసరమైతే నే ఇంట్లోంచి బయటికి రండి మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి

భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.
అత్యవసర పరిస్థితులలో నా నంబర్ కి ఫోన్ చేయండి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి 984803-3090
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 01-24 చిక్కిరి శ్రీకాంత్



ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు అందుబాటులో ఉంటూ అవసరమైన సహాయ చర్యలు చేపట్టండి.తెలంగాణ రాష్ట్రం మొత్తంలో భారీ నుంచి అతి భారీ వర్షం కురుస్తున్న సందర్భంగా అందరూ అప్రమత్తంగా ఉండాలి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి . మహేశ్వరం నియోజకవర్గం వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నందున మూడు రోజులపాటు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బిమాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారుమున్సిపల్ అధికారులు మరియు కార్పొరేటర్లు అందరూ అప్రమత్తంగా ఉండాలని కార్పొరేటర్లు అందరూ మీ డివిజన్లో మీరు బాధ్యత తీసుకొని రాబోయే మూడు రోజులు కంటికి రెప్పలాగా కాపాడుకొని ప్రజలకి అందుబాటులో ఉండాలని ఆదేశించారు వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నందున ఎవ్వరు కూడా బయటికి రావద్దని అదేవిధంగా చెరువులు పూర్తిగా నిండి అలుగులు పోస్తున్నందున ఎవ్వరు కూడా చెరువుల దగ్గరకు వెళ్ళకూడదు. అత్యవసరమైతే తప్ప ఇంట్లోంచి బయటికి రండి మరియు ఈ సమయంలో ప్రయాణాలు చేయకండి. పాత ఇల్లలో నివసిస్తున్న వారు తక్షణమే ఇంటిని విడిచి సమీపంలోని ప్రభుత్వ భవనాలు, పాఠశాలలో ఆశ్రయం పొందండి . పాత గోడల దగ్గరకు వెళ్ళవద్దు. కరంటు స్తంభాలు, వైర్లను ముట్టుకోవద్దు. ముఖ్యంగా చిన్న పిల్లలను ఇంట్లోనే ఉంచండి, బయటకు రానివ్వద్దు. రైతులు తమ పంట పొలాలలో, చేలలో నిల్వ ఉన్న వర్షపు నీటిని వెంటనే తొలగించుకోండి. ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, అందుబాటులో ఉండండి. సబితా ఇంద్రారెడ్డి ముఖ్యంగా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరూ మీ మీ గ్రామాల్లో మీ గ్రామాల బాధ్యత మీరు భుజాల మీద వేసుకొని గ్రామ బాధ్యతలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. అత్యవసర పరిస్థితులలో 100.108 కాల్ చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# హైడ్రా చట్టాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఏర్పాటు చేయడం శుభపరిణామం.

విశ్వశ్రీ లా ఛాంబర్స్ అధినేత హైకోర్టు సీనియర్ న్యాయవాది,
జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్.
ఐపీఎస్ రంగనాథ్ ను హైడ్రా కమిషన్ నియమించడం అభినందనీయం.
ప్రభుత్వ భూములను, కబ్జాలు ఆక్రమణలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం.
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 1 :



తెలంగాణ రాష్ట్రంలో హైడ్రా చట్టాన్ని తీసుకురావడం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపిన విశ్వ శ్రీ లా ఛాంబర్స్ అధినేత, హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్,హైడ్రా డిపార్ట్మెంట్ జీవో ఎంఎస్ నెంబర్ 99,2019 లో విడుదల చేసిన జీవో ఆధారంగా హైదరాబాద్ చుట్టుపక్కల గల ప్రభుత్వ భూములు, చెరువులు, నాళాలు కుంటలు, ప్రభుత్వ భూముల ఆక్రమణకు గురికాకుండా చూడడమే హైడ్రా చట్టం ముఖ్య ఉద్దేశం అన్నారు. సీనియర్ పోలీసు అధికారి రంగనాథన్ హైడ్రా కమిషనర్ గా నియమించి, ప్రకృతి వనరులను పర్యావరణ పరిరక్షణ కాపాడటానికి భవద్గీతను స్ఫూర్తిగా తీసుకొని ఎంతటి వారైనా సరే ప్రభుత్వ భూములలో ఆక్రమణలకు కబ్జాలకు గురి చేసిన నిర్మాణాలను చేపట్టిన వారి యొక్క అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలపడం సాహసోపితమైన నిర్ణయమని అన్నారు.జీవో 99, 2019 సవరణలు చేసి రాష్ట్రంలో ప్రకృతి వనరులు, కాలువలు,చెరువులు, రోడ్లు,ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని ఆక్రమణలు తొలగించాలని శివకుమార్ గౌడ్ తెలిపారు. ప్రకృతి వనరులు పంచభూతాల్లో ఒక భాగమని ప్రకృతి పనులను కాపాడడం మనందరి బాధ్యతని సుప్రీంకోర్టు, హైకోర్టుల ఎన్నో తీర్పులతో చట్ట వ్యతిరేక అక్రమాలకు కబ్జాలు అనుమతించడానికి వీలు లేదని గుర్తు చేశారు. కొన్ని సంవత్సరాల క్రితం ప్రసాద్ చారిటబుల్ ట్రస్టు ద్వారా శివంపేట మండలంలోని ఆక్రమణకు కబ్జాలకు గురవుతున్న విషయాన్ని ప్రభుత్వ అధికారుల దృష్టికి రాతపూర్వకంగా సమర్పించడం జరిగింది. అయినా కానీ అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు. హైడ్రా చట్టాన్ని రాష్ట్రమంతా విస్తరించి ప్రభుత్వ భూములను ఆక్రమణలకు గురి కాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వానికి అంతేనా అవసరమని, అలాగే రానున్న భవిష్యత్ కాలంలో ప్రకృతి వనరులను పునరుద్ధించడము అవసరమని శివకుమార్ గౌడ్ అన్నారు. విశ్వ శ్రీ లా ఛాంబర్స్ తరపున రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## మున్సిపాలిటీ సిబ్బందితో నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను పర్యవేక్షిస్తున్న హాలియా మున్సిపాలిటీ కమిషనర్




(ప్రజా గొంతుక న్యూస్) నాగార్జునసాగర్ నియోజకవర్గంప్రతినిధి షేక్ షాకీర్
(హాలియా మున్సిపాలిటీ)

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా మున్సిపాలిటీ లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ యమ్. రామదుర్గారెడ్డి. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని హాలియా మున్సిపాలిటీ ప్రజలకు తెలియజేశారు. అలాగే విద్యుత్ స్తంభాలను కూడా తాకవద్దు అని కూడా తెలియజేశారు ఇట్టి పర్యవేక్షణలో మున్సిపల్ మేనేజర్ అబ్దుల్ రషీద్ , బిల్ కలెక్టర్లు, బి శ్రీశైలం గౌడ్, ఎ.వెంకటేశం, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రవికుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్, శానిటేషన్ జవాన్లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షాల పట్ల ప్రజలకు ఇబ్బంది ఉంటే మునిసిపల్

## సిబ్బందికి తెలియజేయగలరు కమిషనర్ ఎం రామ దుర్గారెడ్డి

(ప్రజా గొంతుక న్యూస్) నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి// షేక్ షాకీర్ //హాలియా మున్సిపాలిటీ//



నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా మున్సిపాలిటీ పురపాలక సంఘం హాలియా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఎవరికైనా ఇబ్బందిగా వుంటే మున్సిపల్ సిబ్బంది అయిన శానిటేషన్ సూపర్వైజర్ టి.వెంకటయ్య సెల్:7997501490, శానిటేషన్ జవాను ఏ శ్రీను సెల్:9603265128 వీళ్లను సంప్రదించి మి యొక్క సమస్య తెలుపగలరు. ఎం రామ దుర్గారెడ్డి హాలియా పురపాలక సంఘం కమిషనర్

### లింగం ధన గ్రామలో రెండు రోజులుగా కురుస్తున్న

# వర్షానికి కూలిన ఇల్లు





ప్రభుత్వం స్థానిక ప్రజా ప్రతినిధులు ఆదుకోవాలని వలుగొండ శ్రీనివాస్ గౌడ్ మొరా
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

ఏడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి కేశంపేట మండలం లింగం ధన లో ఇల్లు కూలింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం... గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి పురాతనమైన ఇల్లు వర్షానికి పూర్తిగా నాని గోడ మెత్తబడి ఒక్కసారిగా కూలిపోయింది. ఆ సమయంలో ఎవరూ ఇంట్లో లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. శ్రీనివాస్ ఉండడానికి ఇల్లు లేని పరిస్థితి ఏర్పడింది. కుటుంబం వీధిన పడిందని ఆవేదన వెళ్లగక్కారు . ఇంట్లోని నిత్యావసర సరుకులు, దుస్తులు మట్టిలో కలిసిపోయాయని వాపోయారు.ప్రభుత్వం స్థానిక ప్రజాప్రతినిధులు తమకు ఆదుకోవాలని వేడుకున్నారు. ఇల్లు కోల్పోయిన బాధితునికి పునరావాసం కల్పించి నష్టపరిహారం అందేలా కృషి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి.

శివంపేట. ప్రజా గుంతక న్యూస్, సెప్టెంబర్ 1 :



తెలంగాణ రాష్ట్రంలో మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి ప్రజలకు సూచించారు. వర్షాలు నేపథ్యంలో అలుగులు, కుంటల వద్దకు వెళ్ళవద్దని విద్యుత్ ప్రమాదాలో జరగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పురాతన ఇండ్లలో నివాసం ఉండవద్దని, సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని తెలిపారు.అవసరమైతే తప్ప ఇంటిలో ఉండి బయటకు రావద్దని, సూచనలను నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలకు, ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి సూచించడం జరిగింది.

## అత్యవసరమైతే తప్ప ఎవరు కూడా బయటికి రావద్దు

రెండు మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..అందెల



మహేశ్వరం నియోజకవర్గ ప్రజలారా గత రెండు మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలందరూ జాగ్రత్తగా,అప్రమత్తంగా ఉండాలని,అత్యవసరమైతేనే తప్ప మీరు బయటకు వెళ్లాలని కోరుతూ,మీ ప్రాంతాల్లో తడిసిన కరెంటు స్థంబాలకు దూరంగా ఉండాలని,పంట పొలాల్లో రైతులు విద్యుత్ పట్ల జాగ్రత్తగా ఉండాలని,గాలి,దుమారం,వర్షం వలన తెగిన విద్యుత్ వైర్లను ముట్టుకోరాదు.అదేవిధంగా మన గ్రామంలో గాని పట్టణంలో గాని తెరిచి ఉన్న డ్రైనేజీ ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్త వహించాలని కోరుతున్నాను.. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలందరికీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు మరియు ప్రభుత్వ అధికారులు నాతో పాటు ప్రతి ఒక్కరము వారికి అందుబాటులో ఉందాం..

మీ..అందెల శ్రీరాములు యాదవ్
బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్

# నేడు ప్రజావాణి బందు.

జిల్లా కలెక్టర్ కామారెడ్డి
కామారెడ్డి. ప్రజా గొంతుక. న్యూస్ ప్రతినిధి.1 సెప్టెంబర్ 2024.



ఈనెల 2 న సోమవారం నాడు కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లాలో కురుస్తున్న అధిక వర్షాల వలన రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆశీస్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని గమనించి ప్రజలు ప్రజావాణి కార్యక్రమానికి కలెక్టర్ కార్యాలయానికి సోమవారం నాడు రావద్దని ప్రకటనలో జిల్లా కలెక్టర్ తెలిపారు.

### భారీ వర్షాల కారణంగా పాఠశాలలకు

# సోమవారం రోజు సెలవు.

జిల్లా కలెక్టర్ కామారెడ్డి. ఆశిష్ సంఘ్వాన్.
కామారెడ్డి ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి.01 సెప్టెంబర్ 2024.



భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, ఐటిఐలు, రెసిడెన్సియల్ విద్యా సంస్థలకు ఈనెల 2వ తేదీన సోమవారం నాడు సెలవును ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, ఐటిఐలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు ఈ ఆదేశాలను అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.


PROCEEDINGS OF THE DEO & EO, DPO, TSS, KAMAREDDY
Present: Sri. S. Raju, MA, B.Ed.

ORDER:

## కురుస్తున్న వర్షాలకు ప్రజలు

## అప్రమత్తంగా ఉండాలి

కోతకు గురైన బొబ్బిలిచెరువు వెళ్లే దారిని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో





కురుస్తున్న వర్షాలకు షాద్నగర్ పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ అన్నారు.కోతకు గురైన మున్సిపాలిటీలోని బొబ్బిలిచెరువు వెళ్లే దారిని కౌన్సిలర్ బచ్చలి నరసింహ, నాయకులు శేఖర్ సుజీవన్ తో కలిసి పరిశీలించారు. బొబ్బిలి చెరువు పూర్తిగా నిండి అలుగు పారుతుందని చెరువు వద్దకు వెళ్లేవారు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అదే విధంగా మున్సిపాలిటీలో 10వ వార్డు %జూఖ% లో మురుగునీటి కాల్వలను పరిశీలించారు. వెంటనే మురుగునీటి కాలువలోని నీళ్లు, వర్షపు నీళ్లు దిగువకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. వార్డులలో ఎక్కడ నీరు నిలవకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. కురుస్తున్న వర్షాలకు ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# కాలనీవాసుల సహాయం

ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ ( ఎం)



ఆత్మకూరు మండల కేంద్రంలోగత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన శబిర్రు జయమ్మ దశదినకర్మ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతూడబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసులు వంట సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు గర్దాసు లింగయ్య, గట్టు అశోక్, వేముల నరసింహ, రచ్చ రమేష్ ,గంధ మల్ల రమేష్, మంద్ర మహేందర్ ,ఎద్దు సురేష్ ,సారమ్మ తదితరులు పాల్గొన్నారు

## భారీ వర్షాల దృశ్య ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో విస్తారంగా భారీ వర్షాలు నేపథ్యంలో చెన్నూర్ నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గడ్డం వివేక్ వెంకటస్వామి సూచించారు.మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు ఉన్నందున అత్యవసరమైతే తప్ప బయటికి రావొద్దు అని తెలిపారు.గ్రామాలలో పాత ఇండ్లు, గుడిసెలు, శిథిలావస్థలో ఉండే నివాసలలో ఉండే ప్రజలు మరింతగా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సురక్షిత ప్రాంతాలకు వెళ్ళాలని, వాగుల వంకలు పొంగే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాలలో అప్రమతంగా ఉండాలని పోలీసులు, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ముఖ్యంగా రైతులు వ్యవసాయ క్షేత్రంలో పనులకు వెళ్ళినప్పుడు విష సర్పాలు తో జాగ్రత్త వుండాలని, కాలనీలలో కరెంటు స్తంభాలను తాకవద్దు అని వివేక్ వెంకటస్వామి తెలిపారు.



# బాబోయ్ కుక్కలు- హడాలెత్తిస్తున్నాయి.

శివంపేట. ప్రజా గుంతకల్ న్యూస్, సెప్టెంబర్ 1 :



మెదక్ జిల్లా వ్యాప్తంగా పట్టణ ప్రాంతాల నుండి వదులుకొని గ్రామీణ ప్రాంతాల వరకు కుక్కలు అధికంగా ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాలలో కుక్కలు చాలా గ్రామాలల్లో ప్రజలను ప్రమాదాలకు గురి చేస్తున్నాయి. ఈ మధ్యకాలంలోనే దుబ్బాకలో పూరి గుడిసెలో ఉన్న ముసలమ్మ పై దాడి చేసిన సంఘటన తెలిసిందే. దాదాపు కుక్కల గుంపులో 50 నుండి 100 వరకు కుక్కలు ఉండి గ్రామాలల్లో ఇష్టానుసారంగా సంచరిస్తున్నాయి. వీటిపై జిల్లా ప్రభుత్వ యంత్రాంగం దృష్టి సహకరించాలని జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు.

## ఎడతేరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు

## ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలి

మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ..
కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నేత కూన శ్రీశైలం గౌడ్ ను తన నివాసం వద్ద నిజాంపేట్ పరిధి కౌసల్య కాలనీ, దుండిగల్ పరిధి కార్తికేయ నగర్ కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. దానికి మాజీ ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. పలువురు పలు ఆహ్వానపత్రికలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, తప్పనిసరి అయితేనే బయటికి రావాలని అత్యంత జాగ్రత్త గా సూచించారు. నాళాలు డ్రైనేజీలు, పొంగిపొర్లే అవకాశాలు ఉన్నాయని, విద్యుత్ స్తంభాలకు కరెంట్ తీగలకు, పాడుబడ్డ భవనాలకు దూరంగా ఉండాలని అన్నారు. మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్తు శాఖల అధికారులు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన పేర్కొన్నారు.



# వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

అత్యవసరమైతే తప్ప ఎవరు కూడా బయటికి రావద్దు
రెండు మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి పరిగి బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పరిగి బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా మాట్లాడారు.పరిగి నియోజకవర్గంలోని వివిధ మండల ప్రజలారా గత రెండు మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల ప్రతి మండల ప్రజలందరూ జాగ్రత్తగా,అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ఈ వర్షాలకు అత్యవసరమైతేనే తప్ప మీరు బయటకు వెళ్లాలని అన్నారు.ముఖ్యంగా మీ ప్రాంతాల్లో తడిసిన కరెంటు స్థంబాలకు దూరంగా ఉండాలని అదేవిధంగా పంట పొలాల్లో రైతులు విద్యుత్ పట్ల తగు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.గాలి,దుమారం,వర్షం వలన తెగిన విద్యుత్ వైర్లను ఎవరు ముట్టుకోరాదని సూచించారు.అదేవిధంగా మన గ్రామంలో గాని పట్టణంలో గాని తెరిచి ఉన్న డ్రైనేజీ ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్త వహించాలని కోరుతున్నాను.లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలందరికీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు మరియు ప్రభుత్వ అధికారులు నాతో పాటు ప్రతి ఒక్కరము వారికి అందుబాటులో ఉండి ఆపద సమయంలో ఆదుకుందాం అన్నారు.

# శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉండకండి.

వాగులను చెరువులను పరిశీలించిన ఎంపిడివో,ఎంపీవో.
ప్రజా గొంతుక ,రంగారెడ్డి బ్యూరో:



గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పాడుబడిన ఇండ్లు కూలిపోవడానికి సిద్ధంగా ఉంటాయని,ఎవరు కూడా అందులో ఉండరాదని సూచించారు ఎంపీవో కిష్టయ్య,ఇరిగేషన్ ఏఈ గీత..ఆదివారం మండలంలోని కాకునూరు గ్రామంలో స్థానిక మండల అభివృద్ధిశాఖ అధికారి రవిచంద్ర కుమార్ రెడ్డి తో కలసి గ్రామాన్ని సందర్శించారు.ఇందులో భాగంగా వర్షాల కారణంగా దెబ్బతిన్న ఇండ్లను మరియు పొంగిపొర్లుతున్న వాగులను చెరువులను పరిశీలించారు.అనంతరం వాగుల దగ్గర బారికేడ్ కంచెలు ఏర్పాటు చేయడం జరిగినదని తెలిపారు.అలాగే కాకునూరు గ్రామంలో పాడుబడిన ఇంటిని పరిశీలించడం జరిగిందన్నారు.అనంతరం గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ,,పాత ఇళ్లలో,శిథిలా వస్థలో ఉన్న ఇళ్లల్లో ఉండొద్దని సూచిస్తున్నారు. ఎంపీడీవో వెంట మండల ఎస్సై రాజ్ కుమార్,సంబంధిత పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు...

## గంగమ్మ తల్లికి పూజలు చేసిన లింగం ధన గ్రామ ప్రజలు

ప్రజా గొంతుక / సెప్టెంబర్ 1 రంగారెడ్డి జిల్లా బ్యూరో





రంగారెడ్డి జిల్లాలోని కేశంపేట మండలంలోని లింగంధన గ్రామంలో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగును చూసి పులకించిపోయిన గ్రామ ప్రజలు గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన అనంతపురం, పాడిపంటలు పండాలని గంగమ్మ తల్లిని కోరుకున్నారు.

# మెదక్ జిల్లాలో పోలీస్ యాక్ట్ అమలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 1 :



సెప్టెంబర్ 1 నుండి 30వ తేదీ వరకు నెల రోజులపాటు మెదక్ జిల్లాలో పోలీస్ చట్టం అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. ముందస్తు అనుమతి లేకుండా ఏలాంటి ధర్నాలు,ర్యాలీలు, సభలు, సమావేశాలు,ఆందోళన కార్యక్రమాలను నిర్వహించకూడదని జిల్లా ప్రజలకు సూచించారు. ఒకవేళ అనుమతి లేకుండా ఎవరైనా పై చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ప్రజలు ఓపికతో ఉండండి ప్రియారిటి పరంగా అభివృద్ధి చేస్తా

మందమారి మున్సిపాలిటీకి 30 కోట్ల నిధులతో త్వరలో త్రాగునీరు
చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా మందమర్రి మున్సిపాలిటీ.లో ఆదివారం ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి పలు వార్డుల్లో మార్నింగ్.వాకింగ్లో. మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెల అధికారులతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు1,2,22 వార్డుల్లో రోడ్లు,డ్రైనేజీలు లేక ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే కి వార్డు ప్రజలు తెలియజేసినారుసత్వరమే పరిష్కరించేవిధంగా కృషిచేస్తానని అధికారులకు ఆదేశాలు జారీ చేసినారుమందమర్రి మున్సిపాలిటీ అభివృద్ధి పథంలోకి ఒక్కొక్కటిగా ప్రియారిటీ పరంగా అభివృద్ధి పనులను చేపడుతం ప్రజలు కొంత ఓపిక పట్టాలి.అని. మిషన్ భగీరథ.కమిషన్ భగీరథగ మారిందన్నారుకేసీఆర్ మిషన్ భగీరథ పథకం పేరుతో వేల కోట్లు దండుకున్నాడు. అనిమిషన్ భగీరథ ద్వారా వస్తున్న నీళ్ళు మురికిగా వాసన రావడంతో ప్రజలు తాగలేక పోతున్నారు.%శ్రీ% అని అన్నారుమున్సిపాలిటీకి అమృత్ స్కీం కింద 30 కోట్లతో తాగునీటి పథకం ను అందుబాటులోకి తీసుకువచ్చి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందిస్తాం. అని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి 29 ఏళ్లు పూర్తి చేసుకున్న చంద్రబాబు నాయుడు



30వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో పూజలు చేసిన నాయకులు
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణం శ్రీకారం చేసి 29 ఏండ్లు పూర్తిచేసుకుని 30 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆదివారం సీతారామచంద్రస్వామి దేవాలయంలో చంద్రబాబు నాయుడు పేరు మీద పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గం ఇంచార్జ్ బడుగు లక్ష్మయ్య మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేశం గౌడ్ మండల ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్ మారగోని అశోక్ గౌడ్ చెరుకు అశోక్ గౌడ్ యాట వెంకటేశం గోశిక పాండు గోగినేని కృష్ణ తేజ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి: తపస్.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 1 :



మెదక్ జిల్లా కేంద్రంలోని తపస్ కార్యాలయంలో తపస్ మెదక్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్ లు విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వం సిపిఎస్ రద్దు గురించి ఆలోచించకపోవడం శోచనీయమని వారు అన్నారు. సిపిఎస్ రద్దు విషయం అనేది రాష్ట్ర పరిధిలోని అంశం కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓ పి ఎస్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎస్ విధానం వల్ల అటు ప్రభుత్వం కానీ,ఇటు ఉద్యోగి కానీ లాభపడటం లేదు.ఒక ఉద్యోగి తన జీవిత కాలం ప్రభుత్వానికి సేవాలందిస్తే ఉద్యోగ విరమణ అనంతరం పెన్షన్ లేకపోవడం దుర్మార్గమని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఏకీకృత పెన్షన్ విధానం ద్వారా ఉద్యోగి తన చివరి వేతనంలో 50% పెన్షన్ గా పొందే సదుపాయాన్ని కల్పిస్తూ కేంద్ర మంత్రి వర్గం తీసుకున్న నిర్ణయాన్ని తాము స్వాగతిస్తున్నామని,చివరగా పాత పెన్షన్ సాధనే ధ్యేయంగా తపస్ పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నర్సింలు, జ్ఞానేశ్వర్, తపస్ బాధ్యులు శ్రీకాంత్ రెడ్డి, నరేందర్,వినోద్,మధు మోహన్, శ్రీధర్ రెడ్డి, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్
భువనగిరి సెప్టెంబర్ 1. ప్రజా గొంతుక ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర సాధన కోసం కొట్లాడిన ఉద్యమకారులను గుర్తిస్తామని మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారంగా హామీలను అమలు చేయాలని ఆదివారం భువనగిరి జిల్లా కేంద్రంలో చైతన్య యాత్ర కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహంకు. పూల.మాలవేసి పోస్టర్ ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ జార?ండ్ రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లుగానే మన ప్రభుత్వం కూడా అమలు చేయాలని అన్నారు..ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి 250 గజాల ఇంటి స్థలం తో పాటు 25 వేల రూపాయల పెన్షన్ హెల్త్ కార్డు బస్సు పాసు మిగతా రాయితీలు కల్పించి ఉద్యమకారుల న్యాయం చేయాలని అలాగే ఉద్యమంలో పనిచేసి నష్టపోయి కేసులు కానటువంటి ఉద్యమకాలను గుర్తించడానికి ఒక కమిటీ వేయాలని ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు ఈనెల 27న సికింద్రాబాద్లోని హరిహర కళాభవన్ లో జరుగు ఆత్మీయ ఘన. సన్మానం కార్యక్రమాన్ని ఉద్యమకాల పెద్ద ఎత్తున హాజరుకావాలని ఆయన అన్నారు భువనగిరిలో స్వరాజ్ షోరూమ్ దగ్గర నుండి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు కార్లు.లో ర్యాలీతో వెళ్లడం జరిగింది..ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా రాష్ట్ర కమిటీ మహిళా అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి .ప్రధాన కార్యదర్శి పటోళ్ల. సురేందర్ రెడ్డి. జానకి రెడ్డి. గగన్ కుమార్. నెట్టెం భాస్కర్.ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి.నియోజకవర్గ అధ్యక్షులు జోగు అంజయ్య. మారగొని శ్రీనివాస్ గౌడ్.మంటి రమేష్. శీలం స్వామి. మల్లం వెంకటేశం.. గంధం మల్ల. మల్లమ్మ. . . ఈ తాప .మల్లేశం రాంబాబు. దయానంద్ భూపాల్ అవినాష్. మరుగన్ శ్రీనివాస్. నోముల శంకర్. కదిరేని. స్వామి మంటి లింగం శంకర్. ఐటిపాముల పుష్ప. గంధ మల్ల బాలయ్య....తదితరులు పాల్గొన్నారు

## మధ్యాహ్నం భోజనం కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి

# కనీస వేతనం 26,000 ఇవ్వాలి.

ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు డిమాండ్
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



మధ్యాహ్న భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు ఆదివారం నాడు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడుసెప్టెంబర్ 9 మరియు 10 తేదీలలో జరిగే టోకెన్ సమ్మెను జయప్రదం చేయాలని మధ్యాహ్నం భోజన కార్మికులను ఆయన కోరారు రాష్ట్ర ప్రభుత్వం సెంట్రలైజేడ్ కిచెన్ విధానాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని బిల్లు లు నెలనెలా సక్రమంగా రాక అప్పులు చేసి పథకాన్ని నడుపుతు అనేక ఆర్థిక మానసిక శోభకు గురవుతున్నారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఈ మధ్యాహ్న భోజనం పథకం సక్రమంగా నడపకపోవడానికి ప్రభుత్వ విధానాలు కారణమని ఆయన విమర్శించారు పౌష్టికాహారంతో పాటు మంచి భోజనాన్ని అందిస్తున్న కార్మికుల పట్ల ఈ ప్రభుత్వం మంచి ఆలోచనలతో ముందుకు రావాలని ఎన్నికల హామీలను అమలు చేయాలని ఆయన ముఖ్యమంత్రిని డిమాండ్ చేశాడు మధ్యాహ్నం భోజన కార్మికులందరికీ సామాజిక ప్రమాద బీమా సౌకర్యాన్ని చేయాలని ఆయన కోరారునిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా ఒక విద్యార్థికి 25 రూపాయల స్లాబ్ రేటు ఇవ్వాలి ప్రోసిడింగ్ ఆర్డర్ ఇవ్వాలి ఉద్యోగ భద్రత కల్పించాలి వంట షెడ్లు వంట పాత్రలు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలినిత్యవసర వస్తువులను వంట గ్యాస్ కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేయాలిమధ్యాహ్నం భోజనం కార్మికులు డ్రెస్ కోడ్ ఇవ్వాలికార్మికులకు ప్రతినెల 5వ తేదీ నా బిల్లును చెల్లించాలిపై సమస్యలు పరిష్కరించకపోతే రాబోయే కాలంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఆడపడుచులకు అండగా మంచిర్యాల

# ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా లక్షెటిపేట్ మున్సిపాలిటీ లో ఆదివారం ఎమ్మెల్యే ప్రేమ్సాగర్ రావు పట్టణంలోని గురునానక్ ఫంక్షన్ హాల్ లో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు 194 మంది లబ్దిదారులకు 1,94,22, 504 /- రూపాయల చెక్కులను అందజేసినారు కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఎన్నో రకాలుగా ఆదుకుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన కార్పోరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, నాయకురాలు,కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..

## భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

# చిక్కిరి శ్రీకాంత్

తెలంగాణ అసైన్డ్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 01-24



గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు రంగారెడ్డి జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చిక్కిరి శ్రీకాంత్ విజ్ఞప్తి చేశారు, అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, కరెంటు స్థంభాలను, వైర్లను, విద్యుత్ పరికరాలను తాకరాదని సూచించారు. చెరువులు, కుంటలు వద్దకు సెల్ఫీల పేరిట ప్రమాదం కొని తెచ్చుకోవద్దని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.పురాతన ఇళ్లలో ఉన్నవారు సురక్షితమైన ఇంట్లోకి తరలి వెళ్ళాలన్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు..

# వీఎస్ రావు పదవి విరమణ విరమణ

రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కృష్ణ
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 01-24 చిక్కిరి శ్రీకాంత్
సత్కరించిన ఎస్ డబ్ల్యు ఎఫ్ - సిఐటియు తెలంగాణ రాష్ట్ర ఉపదేక్షులు సతిరి కృష్ణ

టీజీఎస్ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆర్టీసీ ప్రధాన కార్యాలయం బస్భవన్లో కమ్యూనికేషన్ సెల్ ఓపీడీలో జూనియర్ అసిస్టెంట్గా పనిచేస్తున్న వీఎస్ రావు శుక్రవారం ఉద్యోగ విరమణ చేశారు. ఆయనతో పాటు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్గా పనిచేస్తున్న ఎస్ కృష్ణకాంత్, డిప్యూటీ సూపరింటెండెంట్గా పనిచేస్తున్న బీ కుమారస్వామి కూడా ఉద్యోగ విమరణ చేశారు. ఈ సందర్భంగా సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్టీసీ నాయకులు. దాదాపు 37 ఏండ్లు సంస్థకు విశేష కృషి ని అభినందించారు. ఈ సందర్భంగా ఆయా ఉద్యోగుల సహచరులు, కింద పనిచేసిన సిబ్బంది ఘనంగా సన్మానించారు. క్రమశిక్షణతో విధులు నిర్వహించి, సంస్థ ఉన్నతికి కారణమైన అధికారుల్ని ఈ సందర్భంగా ఎస్ డబ్ల్యు ఎఫ్ సిఐటియు రాష్ట్ర ఉపదెక్షుకు సతీరి కృష్ణ పాల్గొన్నారుఉద్యోగ విరమణానంతరం శుభప్రదమైన జీవనం కొనసాగాలి అని అన్నారు



# ఏ.ఎస్.పి అంకిత్ కుమార్ సంక్వార్

## చేతుల మీదుగా జిమ్ ప్రారంభం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో నూతన జి ఆర్ ఐ పి జిమ్ ను భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ ఐఏఎస్ మరియు భద్రాచలం ఏ.ఎస్.పి అంకిత్ కుమార్ సంక్వార్ ప్రారంభించారు.దీనిలో భాగంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మనిషికి ఫిట్నెస్ అనేది చాలా ముఖ్యమని ,అది లేకపోతే మనిషి రోగాల బారిన పడే అవకాశం ఎక్కువగా ఉన్నదని భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో ఇలా జిమ్ పెట్టి ప్రజలకు ఆరోగ్యాన్ని అందించాలని మంచి ఆలోచన చేసి నూతనంగా జిమ్ వ్యాయామశాల ను ఏర్పాటుచేసిన షేక్ అర్షద్ కి మా తరఫున భద్రాచలం ప్రజల తరఫున ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామని వారు అన్నారు.

## మున్నూరు కాపు విద్యార్థులకు కాచిగూడ విద్యార్థి ట్రస్టు బోర్డు వాళ్లు స్కాలర్షిప్ల పంపిణీ



ప్రజా గొంతుక . కామారెడ్డి ప్రతినిధి.సెప్టెంబర్. 01.24

కామారెడ్డి జిల్లాలో ఉన్న సంఘ భవనంలో జరిగింది మన కామారెడ్డి జిల్లాలో 69 మంది టెన్త్ మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులకు స్కాలర్షిప్లు పంపిణీ చేయడం జరిగింది దీనికి ముఖ్య అతిథిగా కాచిగూడ విద్యార్థి ట్రస్టు బోర్డు చైర్మన్ మేడం వెంకట్రావు కాచిగూడ సంఘం యొక్క అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్ రావడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మామిండ్ల అంజయ్య అలాగే రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నీలం నర్సింలు. జిల్లా మహిళా అధ్యక్షురాలు బాజా లలిత జిల్లా ప్రధాన కార్యదర్శి పెట్టిగాడి అంజయ్య జిల్లా ప్రధాన ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు నీలం లింగం కాచిగూడ ట్రస్ట్ మెంబర్ భూమన్న రామారెడ్డి మండల అధ్యక్షులు కడెం శ్రీకాంత్ బిబిపేట్ మండల అధ్యక్షులు సుతారి శేఖర్ భిక్కనూర్ మండల అధ్యక్షులు వెంకట నరసన్న దోమకొండ మండల అధ్యక్షులు కూర చంద్రం మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ జిల్లా బాధ్యులు కుంటి అంజన్న సంకరి లింగం మామిండ్ల లింగం సుతారి అంజయ్య పెంటయ్య మాజీ సర్పంచులు మరియు వివిధ కుల సంఘ బాంధవులు అలాగే విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనడం జరిగింది ముధం వెంకయ్య నివాళులు అర్పించడం జరిగింది సీఐ నారాయణ కి కూడా నివాళులు అర్పించడం జరిగింది

# తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ గా పేపర్ శ్రీనివాస్

మఫిషియల్ జర్నలిస్టు కమిటీ రాష్ట్ర కన్వీనర్ గా గుడిపల్లి శ్రీనివాస్( పేపర్ శీనన్న) ఎన్నికయ్యారు.
గుడిపల్లి శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర, ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస రెడ్డి..
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



ఆదివారం సూర్యాపేటలో జరిగిన టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఈ నియామకాన్ని టీయు డబ్ల్యూజే ఐ జేయు రాష్ట్ర అధ్యక్షుడు విరాహత అలీ ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మరియు తెలంగాణ రాష్ట్ర టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామనారాయణ, మాజీ అధ్యక్షుడు నగునూరి శేఖర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కమిటీ రాష్ట్ర కన్వీనర్ గుడిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల వైద్య, ఇండ్ల స్థలాల సదుపాయాలు కల్పనకు ప్రభుత్వం దృష్టికి తీసుకో వచ్చేందుకు ఐజేయు నాయకత్వం కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తుందని తెలిపారు.

# భారీ వర్షాలకు నేలమట్టమైన పెంకుటిల్లు.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 1:

మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రానికి చెందిన కొవ్వూరి మల్లయ్య పెంకుటిల్లు గత రెండు రోజులుగా కురుస్తున్నటువంటి భారీ వర్షాలకు పూర్తిగా నేలమట్టం కావడం జరిగింది. ఇల్లు కూలిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. ఇల్లు కూలడంతో నిత్యవసరాల సరుకులు, ఫర్నిచర్ పూర్తిగా ధ్వంసం అయ్యాయని బాధితుడు బోరున విలపిస్తున్నాడు. ప్రభుత్వమే తనను ఆదుకోవాలని కోరుకుంటున్నాడు

# పోచారం ప్రాజెక్టు కింద ఉన్న గ్రామాలను అలెర్ట్ చెయ్యండి.

అధికారులకు కలెక్టర్ సూచన.
ప్రజా గొంతుక న్యూస్ కామారెడ్డి ప్రతినిధి 1 సెప్టెంబర్ 2024.

అధిక వర్షాలు కురుస్తుందన్న ఈరోజు సాయంత్రం 5 గంటల వరకు పోచారం ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండి ప్రాజెక్టు నుండి నీరు కిందికి వెళుతుంది కాబట్టి ప్రాజెక్ట్ కింది ప్రాంతాలైన హవేలీ గన్ పూర్, నాగిరెడ్డిపేట, ఎల్లారెడ్డి, నిజాంసాగర్ మండలాల ప్రజలను అప్రమత్తం చేయాలని రెవెన్యూ, పోలీస్ మరియు ఇరిగేషన్ శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశించారు. ఆలేరువాగు, పోచారంనది పరిసర ప్రాంతాలైన పోచంర్యాల్, సర్దానా, మాల్ తుమ్మెద, గోల్లింగల్, చినూర్ నాగిరెడ్డిపేట్, వెంకంపల్లి, తాండూర్ మాసన్ పల్లి, రుద్రారం గ్రామాల పంచాయతీ కార్యదర్శులు టాంటమ్ చేసి ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు.

## రాష్ట్రానికి రెడ్ అలర్ట్.ఈ ప్రాంత ప్రజలు జాగ్రత్త.



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. శుక్రవారం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. మధ్య బంగాళాఖాతంలో ఏర్పడ్డ తీవ్ర అల్పపీడనం శనివారం ఉదయం వాయుగుండంగా మారింది. దీని ప్రభావంతో ఇవాళ, రేపు తెలంగాణ రాష్ట్రానికి భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.ప్రస్తుతం బంగాళాఖాతంలో వాయుగుండం కొనసాగుతోందన్నారు.ఈ వాయుగుండం ప్రభావంతో తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ మేరకు రాష్ట్రానికి రెడ్ అలర్ట్ జారీ చేశారు. ముఖ్యంగా నల్లగొండ, నాగర్ కర్నూల్, వనపర్తి,జోగులాంబ గద్వాల్, నారాయణ పేట జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని చెప్పారు. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం,ఖమ్మం,సూర్యాపేట జిల్లాలో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉందన్నారు.శనివారం నాడు ములుగు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయన్నారు. తెలంగాణలో గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందన్నారు.కాగా,ఇప్పటి వరకు నారాయణపేటలో అత్యధికంగా 13 సెంటిమీటర్ల వర్షపాతం నమోదైంది.రెడ్ అలర్ట్ ప్రకటించిన జిల్లాలివే.కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి,ములుగు,భద్రాద్రి కొత్తగూడెం,ఖమ్మం,నల్గొండ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఆదిలాబాద్, కొమరం భీం అసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, సూర్యాపేట, మహబూబ్‌నగర్, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

## కేంబ్రిడ్జి యూనివర్సిటీ ఎన్విరాన్ మేంటల్ సైన్స్ మీద గౌరవ డాక్టరేట్ పట్టా అందుకున్న



శంషాబాద్ వాసికి చెందిన కొలన్ ప్రదీప్ రెడ్డికి
శుభాకాంక్షలు తెలియజేసిన బీజేవైఎం నాయకులు మేకల ఆనంద్ ముదిరాజ్
ప్రజా గొంతుక / రంగా రెడ్డి జిల్లా బ్యూరో



శుభాకాంక్షలు తెలియజేసిన బీజేవైఎంనాయకులు మేకల.ఆనంద్ ముదిరాజ్

ముంబయి లో కేంబ్రిడ్జి యూనివర్సిటీ నుండి కేంబ్రిడ్జి యూనివర్సిటీ నుండి శంషాబాద్ కి చెందిన కొలన్ ప్రదీప్ రెడ్డికి ఎన్విరాన్ మేంటల్ సైన్స్ మీద గౌరవ డాక్టరేట్ పట్టాశంషాబాద్ కి చెందిన కొలన్ ప్రదీప్ రెడ్డికి ఎన్విరాన్ మేంటల్ సైన్స్ మీద గౌరవ డాక్టరేట్ పట్టా ఇవ్వడం జరిగింది ఇతను గతంలో 2015 నుండి 2023 వరకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబెర్ గా పని చేయడం జరిగింది అలాగే పొల్యూషన్ అవేర్ నెస్ ప్రోగ్రామ్ లు ఎన్నో చేసి ప్రజలకు అవగాహన కల్పించారు ఎన్విరాన మెంటల్ పైన ఇతను రీసెర్చ్ చేయడం జరిగింది వాయువు, వాటార్ పొల్యూషన్ పైన చాలా కార్యక్రమాలు చెట్లు పెంపకం మరియు వాటిని రక్షించే విధానాల పైన చాలా కార్యక్రమాలు చేసి ప్రజల బాగగోగుల్ గురించి స్పందచి ఆరోగ్యానికి హానికరమని తెలిసిన కాలుష్యం పైన అవగాహన సదస్సులు నిర్వహించారు. ఇలాంటి కార్యక్రమాలు చేసిన కొలన్ ప్రదీప్ రెడ్డి ని కెమెబ్రిజే డిజిటల్ యూనివర్సిటీ వాలు ఇతని సేవలు గుర్తించి గౌరవ డాక్టరేట్ పట్టా ఇవ్వడం జరిగింది ప్రదీప్ రెడ్డికి డాక్టరేట్ పట్టా వచ్చిన సందర్భంగా అతను చాలా సంతోషము వ్యక్తం చేశారు వాల కుటుంబ సభ్యులు కూడా అభినందించారు ప్రదీప్ రెడ్డి గమాట్లాడుతూ నా ఇన్నేళ్ల కష్టానికి ఫలితం దక్కింది అని చెప్పారు. ఈ సందర్భంగా బీజేవైఎం నాయకులు మేకల ఆనంద ముదిరాజ్ మాట్లాడుతూ. శంషాబాద్ చెందిన వ్యక్తికి గౌరవ డాక్టరేట్ పట్టా పొందడం, శంషాబాద్ మండలానికి ఎంతో గర్వకారణమని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని సందర్భంగా మాట్లాడారు.

# చెరువులు, కుంటలకు జలకళ శుభ పరిణామం

యువ నాయకులు తోకల మురళీకృష్ణ "
ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
ప్రజా గొంతుక /తెలంగాణ బ్యూరో



ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలతో రాజేంద్ర నగర్ నియోజక వర్గంలోని చెరువులు కుంటలు జలకళను సంతరించుకున్నాయని, ఇది రైతాంగానికి ఎంతో శుభ పరిణామం అని యువ నాయకులు " తోకల మురళీకృష్ణ " అన్నారు. ఆదివారం ఆయన " విలేకరులతో. మాట్లాడారు. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు చెరువులను సందర్శించడానికి ఆసక్తి చూపుతుంటారని ఈ సందర్భంగా అప్రమత్తంగా ఉండకపోతే ప్రమాదాలు సంభవిస్తాయని హెచ్చరించారు. ముఖ్యంగా చేపలు పట్టేందుకు యువకులు చెరువులకుంటల చుట్టు ఈ వర్షాల సమయంలో అక్కడ ఉండొద్దని తెలిపారు. వర్షాల వల్ల చెరువులు, కుంటలకు ఏవైనా సమస్యలు ఏర్పడితే ప్రభుత్వం వాటిని వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి మరమ్మత్తులు చేపడుతుందని పేర్కొన్నారు. ఈ వర్షాల వల్ల భూగర్భ జలాలకు రెండు సంవత్సరాల వరకు ఎలాంటి ధోకా ఉండదని పేర్కొన్నారు. తాగు, సాగునీటి కష్టాలు ఉండవని వివరించారు. భూగర్భ జలాలకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. సంబంధిత శాఖల అధికారులు ఈ వర్షాలు కురిసే వరకు అప్రమత్తంగా ఉంటారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ సహకరిస్తారు, ప్రజలు కూడా అధికారులకు సహకరించాలి. ప్రైవేటు మరియు ప్రభుత్వ విద్యాసంస్థలన్నింటికీ రేపు సోమవారం సెలవుదినంగా ప్రభుత్వం ప్రకటించిందని, భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఎవరు అనవసరంగా బయటికి వెళ్ళకూడదని తెలిపారు. చెరువులను కుంటలను సందర్శించడానికి ఇది సరైన సమయం కాదని వాగులు వంకల జోలికి వెళ్లకూడదని, పాత ఇళ్లలో ఉంటున్నవారు వెంటనే ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని నాయకులు తోకల మురళి కృష్ణ పేర్కొన్నారు. చెరువులు, కుంటలు తెగే అవకాశాలు ఉన్న చెరువుల సమీపంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇటీవల కాలంలో సరైన వర్షాలు లేక చెరువులు, కుంటలు కళావిహీనంగా మారాయని ప్రస్తుతం నియోజకవర్గంలో చెరువు కుంటలకు, వాగులు వంకలకు జలకల సంతరించుకుందని.. ఇది శుభ పరిణామం అంటూ ఆనందం వ్యక్తం చేశారు.ప్రజలు ఈ సమయంలో చెరువుకుంటల వద్దకు వెళ్ళొద్దని మరోసారి విజ్ఞప్తి చేశారు.

# మిషన్ భగీరద కార్మికుల 5 నెలల బకాయి వేతనాలు చెల్లించాలి

సిఐటియు జిల్లా కోశాధికారి జి. పద్మ



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండలంలో మిషన్ భగీరథ మంచినీటి సరఫరా విభాగంలో పనిచేస్తున్న

కార్మికులకు రావాల్సిన 5 నెలల వేతన బకాయిలు, కార్మికులకు రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా కోశాధికారి జి. పద్మ, డిమాండ్ చేశారు. ఆదివారం దుమ్ముగూడెం మండలంలో మిషన్ భగీరథ కార్మికులు చేస్తున్న సమ్మె శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నెలల తరబడి వేతనాలు రాకుండా కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు .అధికారులకు కాంట్రాక్టర్ కు అనేకసార్లు కార్మికులు వారి గోడు వెళ్ళబోసుకున్నప్పటికీ స్పందన కరువైందని అన్నారు. 18 నెలలుగా తమకు రావలసిన బిల్లులు ప్రభుత్వ నుంచి రాలేదని అందువల్లనే తాము జీతాలు చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందని మన వైపు కాంట్రాక్టర్ చెబుతున్నారు .ఎండ ,వాన చలి అనే తేడా లేకుండా మంచినీళ్లు సరఫరా చేస్తూ పైప్ లైన్ లో ఎక్కడ ఏ ఆటంకం ఏర్పడిన రిపేర్లు చేస్తూ ప్రజలకు త్రాగునీరు అందిస్తున్న మిషన్ భగీరథ కార్మికుల పట్ల ప్రభుత్వం బాధ్యత లేకుండా వ్యవహరిస్తుందని సిఐటియు పేర్కొన్నది. ఒకవైపు విష జ్వరాలతోటి కార్మికులు, కార్మిక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని వైద్యానికి, పిల్లల చదువుకు, కుటుంబ పోషణకు అప్పులు చేయలేని దుస్థితి ఏర్పడిందని నెలలు తరబడి వేతనాలు రాకపోతే పైసా కూడా అప్పు పుట్టనటువంటి పరిస్థితుల్లో కార్మికులు తీవ్రమైన మానసిక ఆందోళనకు గురవుతున్నారు. పలువురు కార్మికుల కుటుంబాలు హాస్పటల్లో వైద్యం చేయించుకోవడానికి డబ్బులు లేక అవస్థలు పడుతున్న పరిస్థితి ఉందని సిఐటియు పేర్కొన్నది. ప్రజా పాలనని గొప్పగా చెబుతున్న ప్రభుత్వం చిన్నచిన్న కార్మికులకు ఇచ్చే కొద్దిపాటి వేతనాలు కూడా నెలలు తరబడి చెల్లించకుండా పెండింగ్లో ఉంచటం ఏ విధంగా ప్రజాపాలన అవుతుందోప్రభుత్వం సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ప్రభుత్వం వేతనాలు చెల్లించని కారణంగానే మంచినీటి సరఫరాను పూర్తిగా నిలిపివేసి, విధులు బహిష్కరించి సమ్మె చేస్తున్నారని ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం ,మిషన్ భగీరథ అధికారులు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు .ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని బకాయి వేతనాలు చెల్లించాలని కోరారు. ప్రతి నెల మొదటి వారంలో వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ కార్మికుల అధ్యక్ష కార్యదర్శి జి. శ్రీను %ూ%.సాయి చందు దాసు పవన్ సాయి రెడ్డి పవన్ రెడ్డి కళ్యాణ్ కాము సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైష్ ఫెడరేషన్ (ఐవిఎఫ్) కి తలసేమియా అవార్డులు..

కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. సెప్టెంబర్. 01.24



తలసేమియా సికిల్ సెల్ సొసైటీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో తలసేమియా చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాల ఏర్పాటు చేసి వారి ప్రాణాలను కాపాడిన కామారెడ్డి రక్తదాతల సమూహం,ఇంటర్నేషనల్ వైష్ ఫెడరేషన్(ఐవిఎఫ్) లకు ఉత్తమ మోటివేటర్ మరియు రక్తదాతల అవార్డులను ముఖ్య అతిథులుగా విచ్చేసిన డాక్టర్ సంగీత పాఠక్, అపూర్వ గోష్,కోటపాటి రత్నావళిలు అవార్డు గ్రహీతలు డాక్టర్ బాలు,డాక్టర్ వేదప్రకాష్,జమీల్,గంప ప్రసాద్, డాక్టర్ పుట్ల అనిల్ కుమార్,వెంకటరమణ ఈ రోజు శివరాంపల్లిలో గల తలసేమియా సికిల్ సెల్ సొసైటీలో అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం 3500 యూనిట్ల రక్తాన్ని అందజేసి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నమోదు కావడం జరిగిందని,భారత దేశంలోనే మొట్టమొదటి స్వచ్ఛంద సేవా సంస్థగా కామారెడ్డి రక్తదాతల సమూహం,ఇంటర్నేషనల్ వైష్ ఫెడరేషన్ కి గుర్తింపు రావడం జరిగిందని,తలసేమియా వ్యాధితో బాధపడే చిన్నారుల కోసం భవిష్యత్తులో మరిన్ని రక్తదాన శిబిరాలను నిర్వహించి వారి ప్రాణాలను కాపాడడానికి కృషి చేస్తామని అన్నారు.రక్తదానానికి ముందుకు వచ్చిన రక్తదాతలకు,ఎంతగానో సహకరిస్తున్న మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పాత పెన్షన్ విధానం అమలు చేసి సంపూర్ణ బద్రత కల్పించాలి...

ప్రజాగొంతుక న్యూస్ రాయికల్




పెన్షన్ విద్రోహ దినం నిరసనలో ఆర్.యు.పి.పి.టి జగిత్యాల జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామి యాదవ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యాయ జేఏసి ఆద్వర్యంలో సెప్టెంబర్ -1 పెన్షన్ విద్రోహక దినం సందర్భంగా జిల్లా కేంద్రంలో గల మినిస్టేడియం నుండి తహశీల్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వరకు నల్లబ్యాడ్జీలు ధరించి నినాదాలతో ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి పాల్గొని సంఘీభావం తెలియజేసారు. ఈ సందర్భంగా రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు వేల్పుల స్వామి యాదవ్ మాట్లాడుతూ ఉద్యోగుల పాలిటి శాపం గా మారిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేసి ఒకే దేశం ఒకే పెన్షన్ లో భాగంగా పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, పెన్షన్ ఉద్యోగుల హక్కు అని బిక్ష కాదని అన్నారు. పాత పెన్షన్ తోనే ఉద్యోగులకు సంపూర్ణ బద్రత లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు చంద సత్యనారాయణ, టి.జి.యు.ఎస్ జిల్లా శాఖ అధ్యక్షులు నూనావత్ రాజు, పి.ఆర్.టి.యు జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి, బోయినిపెల్లి ఆనందరావు, బిటిపిఫ్ జిల్లా శాఖ అధ్యక్షుడు శంకర్ బాబు, ఎస్సీ ఎస్టీ టీచర్స్ యూనియన్ అధ్యక్షులు నకుమల్ల నర్సయ్య, ఎల్.ఎఫ్.ఎల్ హెచ్.ఎం. అసోసియేషన్ జిల్లా బాధ్యులు కొగుల రవి బాబు వివిధ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సర్కిల్ పోస్టల్ శాఖ హైదరాబాద్ ఆర్.పి.ఎల్. ఐ. డి. ఇ. అవార్డు గ్రహీత

సూర్యాపేట హెడ్ పోస్ట్ మాస్టర్ శ్రీ బొజ్జ సునీల్ కుమార్ కు ఘన సన్మానం
సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్‌లి

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: బేతెస్ధ ప్రార్ధన మందిరం ఖాసీంపేట, నాల్గో వార్డు, సూర్యాపేట నందు బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఇటీవల కాలంలో 2023-2024 సంవత్సరానికి ఆర్ పి ఎల్ ఐ డి ఇ విభాగం లో ప్రధమ స్థానం పోస్టల్ శాఖ తెలంగాణ సర్కిల్ లోని సూర్యాపేట ప్రధాన కార్యాలయం మేనేజర్ బొజ్జ సునీల్ కుమార్ ను తన సతీమణి బొజ్జ భాగ్యమ్మను శాలువాతిలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రసంగికులుగా రాజ్ కిరణ్ మెరిపో 'ది లైట్ ఆఫ్ లైఫ్ మినిస్ట్రీస్ -హైదరాబాద్", డైరెక్టర్ రేమా బైబిల్ ట్రైనింగ్ కాలేజ్ క్యాంపాస్ హైదరాబాద్,పోస్టల్ యస్. పి వడ్లమూడి వెంకటేశ్వర్లు సూర్యాపేట డివిజన్,పాస్టర్ కొండేటి లాజర్, పాస్టర్ కొమ్ము హోసన్నా, పాస్టర్ మోజెస్, సుధాకర్, సురేష్, రాజు, వెంకన్న, శేఖర్, యేసుపాదం, కళింగ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# బిఆర్ఎస్ చేస్తున్న ప్రచారాన్ని రైతులు నమ్మద్దు

పి సి సి మెంబర్ పత్తి కృష్ణారెడ్డి
ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



బీఆర్ఎస్ చేస్తున్నటు ప్రచారాన్ని రైతులు నమ్మొద్దని, అలాగే నియోజవర్గం లో ఉన్నటువంటి ప్రజలు కూడా నమ్మొద్దని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చినటు వంటి హామీలని నెర వేరుస్తుందని రుణమాఫీ కి సంబంధించి నటు వంటి రెండు లక్షల రుణమాఫీ కాంగ్రెస్ పార్టీ చేయడానికి సిద్ధంగా ఉంది...!అదే విధంగా ఒక లక్ష తొంబై తొమ్మిది వేల తొమ్మిది వందల రూపాయలు ఉన్నటు వంటి రైతాంగానికి రుణమాఫీ జరిగింది. రైతుల కుటుంబాల సంబంధించి కొంత ఇబ్బంది ఉన్నా వ్యవసాయ అధికారులు గ్రామాల్లోకి వచ్చి వారి వివరాలు తీసుకుని పరిష్కార మార్గాలు వేతుకుతా ఉన్నారు ప్రతి రైతుకి రుణమాఫీ వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది టెక్నికల్ గా కొన్ని ఇష్యూస్ ఉన్న వాటిని పరిష్కరించడానికి ప్రభుత్వం కంకణ బద్దంగా ఉంది.. ఈ లోపు బిఆర్ఎస్ చెప్పిన మాటలు రైతులు నమ్మొద్దని స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న అటువంటి వ్యక్తుల్లగా "లిక్కర్ స్కాం" లో ఇరుక్కునటు వంటి కవిత కి నీరాజనాలు పలకటం ఆహ్వానాలు పలకటం బిఆర్ఎస్ చేస్తున్నటువంటి పని తీరు ఇవ్వాళ ప్రజలు చూసి విస్తూ పోతున్నారు, బిఆర్ఎస్ చేసేటువంటి మాటలు ప్రజలు నమ్మొద్దని కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటు వంటి అన్ని గ్యారెంటీ లనీ పథకాలను అమలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని రైతులు బిఆర్ఎస్ మాటలు నమ్మొద్దని అదే విధంగా పట్టణం లో మున్సిపాలిటీ లో గ్రామాల్లో ప్రజలు వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని రానున్నటీ వంటి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మండలాల్లో, గ్రామాల్లో ఉన్నటువంటి కార్యకర్తలు కృషి చెయ్యాలని ప్రజలకి, రైతులకి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అండగా ఉండాలని పత్తి కృష్ణారెడ్డి అన్నారు, ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్రం సతీష్ రెడ్డి కమలాపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలస్వామి రమేష్ ఇల్లంతకుంట మండల అధ్యక్షులు ఇంగిలి రామారావు వీణవంక మండల అధ్యక్షులు ఎండి సాయి భూషణ్ ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీపతి నరేష్. దిడ్డి రాము, శ్రీహరి సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ముద్దమల్ల రవి, మానుపాటి సూర్య, పాతకాల అనిల్, పంజాల అజయ్, పాతకాల రమేష్, సతీష్ , సుధాకర్, కమలాకర్, చుక్క రావు, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## జల్ పల్లి మున్సిపాలిటీ లో కాంగ్రెస్ పార్టీ కి గట్టి ఎదురుదెబ్బ..

కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి 30 మంది యువకులు మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో చేరిక...
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 01-24 చిక్కిరి. శ్రీకాంత్



మహేశ్వరం నియోజకవర్గం పరిధి జల్ పల్లి మున్సిపాలిటీ సాదత్ నగర్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన 30 మంది కార్యకర్తలు జల్ పల్లి మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ . హామీద్ షర్ఫుద్దీన్ మరియు సీనియర్ నాయకులు బదర్ ఆధ్వర్యంలో జిల్లెల గూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి , మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు . పి. సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరటం జరిగినది . పార్టీలో చేరిన యువకులకు బిఆర్ఎస్ పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించిన సబితా ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా పార్టీలో చేరిన యువకులు మాట్లాడుతూ,.. మా ప్రాంత అభివృద్ధి గడిచిన ఎనిమిది నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత శూన్యమని గ్రహించి గతంలో సబితా ఇంద్రారెడ్డి చేసినటువంటి అభివృద్ధి తప్ప,, ప్రస్తుత పరిస్థితుల్లో మా యొక్క సమస్యలను పట్టించుకునే నాధుడు లేక ఆ పార్టీలో ఇమడలేక ఆవేదనతో మా కాలనీ అభివృద్ధి జరగాలంటే అమ్మ సబితా ఇంద్రారెడ్డి తోనే సాధ్యమని భావించి పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన యువకులకు సముచిత స్థానం కల్పిస్తానని, పార్టీ కోసం మరింత కష్టపడి పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు.

### మార్కండేయ స్వామికి పూజలు నిర్వహించిన భక్తిరత్న

## రామకోటి రామరాజు

సిద్దిపేట ప్రజా గొంతుక



శ్రావణమాసం మాస శివరాత్రి సందర్భంగా ఆదివారం నాడు సిద్దిపేట లోని మార్కండేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శివుని ఆజ్ఞ లేనిదే చీమైన కుట్టదన్నారు. అల్పాష్యుకుడు ఐన మార్కండేయుడు ఓం నమఃశివాయ పంచాక్షరీ మంత్రాన్ని అనునిత్యం స్మరించడం వల్ల చిరంజీవితత్వాన్ని పొందారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేద పండితులు మలిపెద్ది నాగేందర్ లు పాల్గొన్నారు.

### అలుపెరుగని వర్షానికి దోమ పెద్ద

## చెరువు నిండుకుండలా మారిన వేళ







అలుగు పారి వృధాగా వెళుతున్న నీరు...
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి కృష్ణ యాదవ్

ఇటీవల కురుస్తున్న వర్షానికి మూడు రోజుల నుండి వాగులు కారడంతో దోమ మండల కేంద్రంలో ఉన్న ఉదన్ రావు పల్లి కి దగ్గర్లో ఉన్న దోమ పెద్ద చెరువు నిండడం జరిగింది. గ్రామంలో ఉన్న రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రెండు పంటలగాను సరిపడే నీళ్లు రావడం వల్ల రైతులు ,యువత, సంతోషపడుతున్నారు.అ లుగుపారి దోమచెరువు కింద ఉన్న వాగు, నుండి క్రిందికి నిండి వెళ్లడం జరుగుతుంది. సంతోషపడుతున్న గ్రామ రైతులు,యువకులు...

### మధుర గాయకుడిగా అవార్డు అందుకున్న మంథని

## వాసి డా.ఎస్వీఆర్ వెంకటేష్

జిల్లాల ఎల్లలు దాటిన మంత్రపురి కీర్తి
ప్రజా గొంతుక న్యూస్/మంథని/సెప్టెంబర్ 1



మంథని పట్టణానికి చెందిన ప్రముఖ గాయకుడు ఎస్ వి ఆర్ వెంకటేష్ మధుర గాయకునిగా సతీ సమేతంగా అవార్డు అందుకున్నారు. నాగశ్రీ సాంస్కృతిక శాఖ స్వర్ణ మధురిమ కల్చరల్ ఖమ్మం ఆధ్వర్యంలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డు దక్కించుకున్నారు. సుధీర్ఘ గానలాహరి సంగీత సాంస్కృతిక కార్యక్రమంలో వర్ధమాన మధుర గాయకుడు ఎస్వీఆర్ వెంకటేష్ తన పాటలతో ప్రతిభను ప్రదర్శించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన జీనియస్ ఇండియా బుక్ అఫ్ రికార్డ్ బింగి నరేందర్ గౌడ్,ముకుంద చారిట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ ఖమ్మం చెరుకూరి రాజి, చేతుల మీదుగా సుమధుర గాయకునిగా అవార్డుని అందుకున్నారు.ముఖ్య అతిథులు మాట్లాడుతు 14 గంటలలో వారితో మమేకమై వివిధ పాటలతో ప్రదర్శనలను ఇవ్వడం ఎంతో గొప్ప విషయం అని డా.ఎస్వీఆర్ ను అభినందించారు.కార్యక్రమంలో కవులు,గాయకులు,స్వర మధురిమ అధ్యక్షులు ఇసనపల్లి నగేష్,ప్రముఖ న్యాయవాది జిల్లా లక్ష్మినారాయణ,మ్యూజిక్ డైరెక్టర్ మాధవరావు,వి.వి.రెడ్డి,మన్నెపల్లి మల్లికార్జున్, తదితరులుపాల్గొన్నారు.

## కామారెడ్డి నియోజకవర్గం పరిధిలోని ప్రతి వినాయక మండపానికి కేవీర్ లడ్డు ప్రసాదం.

ప్రతి సంవత్సరం లాగానే ఈ సారి కూడా ఎమ్మెల్యే కాటిపల్లి వేంకట రమణ రెడ్డి.లడ్డూల పంపిణీ చిన్నా పెద్దా తేడా లేకుండా దాదాపు 3000 మండపలకు పంపిణీ
వరుసగా 6 వ సంవత్సరం పంపిణీకి ఏర్పాట్లు
బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి
కామారెడ్డి ప్రజాగొంతుక. న్యూస్ ప్రతినిధి. సెప్టెంబర్ 01.24



కామారెడ్డి నియోజకవర్గ పరిధిలో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసే వినాయక మండపాలకు కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి. పంపిణీ చేసే లడ్డు ప్రసాద తయారి పూజా కార్యక్రమం బీజేపీ పట్టణ అద్యక్షుడు భరత్, బీజేపీ సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి లు చేయటం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా కామారెడ్డి నియోజకవర్గం పరిధిలోని ప్రతి వినాయక మండపానికి కేవీర్.లడ్డు ప్రసాదం అందజేయటం జరుగుతుందని, నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేసే వినాయక మండపలకు చిన్నా పెద్దా తేడా లేకుండా దాదాపు 3000 మండపలకు పంపిణీ చేస్తామని, వరుసగా 6 వ సంవత్సరం పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. హిందువులు జరుపుకునే పండగలను మరింత ఉత్సాహంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి.గత 6 సంవత్సరాలుగా వినాయక మండపాలకు లడ్డు, దుర్గా మాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మ వారికి చీర, శ్రీరామ నవమి కి శోభాయాత్ర, మాహ శివరాత్రి సందర్భంగా జాగరణ , ఉగాది పర్వదినం సందర్భంగా యెడ్ల బండి ఏర్పాటు ఇలా ప్రతి పండగలో అన్నిటికీ ముందుండి తానై నడిపిస్తున్నారని అన్నారు.

### 144 వారాలుగా ఆదివాసుల కు అన్నదానం చేస్తున్న

## లయన్ నీలి ప్రకాష్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ చర్ల మండలం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం మీకోసం మేమున్నాం టీం నిర్వహిస్తున్న వారాంతపు ప్రతీ ఆదివారం అన్నదానం 144 వ వారం కార్యక్రమంలో భాగంగా, కీర్తిశేషులు శ్రీ చింతలపూడి వెంకటేశ్వర్లు మాష్టారు జ్ఞాపకార్థం వారి శిష్యులు శ్రీమతి ఇర్ప రాజు వెంకటరమణ కుటుంబ సభ్యులు పంపిన వితరణతో చర్ల గాంధీబొమ్మ సెంటర్ వద్ద సుమారు 200 మందికి ఉచితంగా భోజనాలు పెట్టడం జరిగింది.వర్షం ఉన్నప్పటికీ సంతకు వచ్చిన పేదలు అన్నదానంకు అత్యధికంగా రావడం అనేది, వారి ఆవశ్యకతను తెలియజేస్తూంది.. పేదవారికి ఈ విధంగా అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని, ప్రతీ ఒక్కరూ కూడా ముందుకొచ్చి తమ తమ శుభకార్యాలను, జ్ఞాపకార్థాలను వీరితో పంచుకోవాలని చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ కోరారు.ఈ కార్యక్రమంలో అన్నదాతలు ఇర్ప రాజు, వెంకటరమణమ్మ, భావన,భార్గవి, సహస్ర,అంబోజి సతీష్,మర్ల ప్రసాద్ సంస్థ సభ్యులు తమ సేవలందించారు





## పేదల పెన్నిధి దివంగత నేత వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి వేడుకలు విజయవంతం చేద్దాం

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
కాంగ్రెస్ పార్టీ నేత మహమ్మద్ ఇబ్రహీం
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రైతు బాంధవుడు దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15 వర్ధంతి సందర్భంగా సోమవారం ఉదయం 9:30 గంటలకు షాద్ నగర్ ముఖ్య కూడలి చౌరస్తా లోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించడానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరవుతారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు జడ్పీటీసీలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరుతున్నాను ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు అందరూ హాజరుకావాలని కాంగ్రెస్ పార్టీ నేత మహమ్మద్ ఇబ్రహీం కోరారు

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమాచార హక్కు చట్టం



ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి )సెప్టెంబర్ 1/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమాచార హక్కు చట్టం ఏర్పాటు చేయబడింది . ప్రజల్లో సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించడం కోసం ప్రజల యొక్క సమస్యల పరిష్కారం కొరకు జిల్లాలో సమాచార హక్కు నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ కార్యవర్గం ప్రెసిడెంట్ గా బండా శ్రీధర్ రెడ్డి నీ నియమించడం జరిగింది జిల్లా జనరల్ సెక్రెటరీగా ఎం రేవంత్ మరియు జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా వాసు ,మురళీమోహన్ ట్రెజరుగా గంద్ర జీవన్ రెడ్డి ,ఈసీ మెంబర్ గా ఎండి అబ్దుల్ పాషా గా నియమించడం జరిగింది అని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కార్తీక్ రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ప్రసన్నారెడ్డి, ఆదిత్య, శరత్, దాసు, మోహిన్, శశి ,తదితరులు పాల్గొన్నారు

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి
భువనగిరి. సెప్టెంబర్ 1 ప్రజా గొంతుక ప్రతినిధి

గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షం దాటికి వాగులు వంకలు పొంగిపొర్లు పోతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎవరు కూడా బయటికి రావద్దని భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి అన్నారు పోచంపల్లి బీబీనగర్ రెవెన్యూ ఇరిగేషన్ పోలీస్ అధికారులతో కలిసి బీబీనగర్ మండలం రుద్రవిల్లి గ్రామంలోని మోసి పరిసర ప్రాంతాలను ఆదివారం పరిశీలించారు మూసి పరిసర ప్రాంతాల రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు హైదరాబాద్లో భారీ వర్షం దాటికీ మూసి వాగు ఉప్పొంగి ప్రవహిస్తుందని లో లెవెల్ పై నుండి వరద నీరు వెళ్లడం కారణంగా అధికారుల అప్రతంగా ఉండాలని సూచించారు అత్యవసర సమయంలో అధికారుల సహాయం తీసుకోవాలని అన్నారు



# భారీవర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండండి వోడితల ప్రణవ్

వరద ప్రభావిత ప్రాంతాలపై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక ద్రుష్టి పెట్టండి.విపత్తు పరిస్థితులు ఉంటే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సైనికులుగా పనిచేయండిభారీ వర్షాలు తగ్గింతవరకు రైతులు పొలాల వద్దకు వెళ్ళకండి ఆపదలో ఉన్నవారిని ఆదుకోండిసంబంధిత మండల అధికారులకు సమాచారం ఇవ్వండిహుజురాబాద్ నియోజకవర్గ అధికారులతో ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటున్న వోడితల ప్రణవ్

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



రెండు రోజులు పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ సమాచారం మేరకు హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణశాఖ కరీంనగర్ జిల్లాకు రెడ్ అలెర్ట్ జారీ చేయడంతో లోతట్టు ప్రాంతాలో ఉన్నవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఏలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.వరద ప్రభావిత ప్రాంతాలలో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని,వరదల తాకిడి ఎక్కువగా ఉండటం వల్ల చెరువుల మత్తడిల వద్ద పరిస్థితి అంచనా వేసుకోవాలని కోరారు. రైతులు వర్షాలు తగ్గేంతవరకు వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లవద్దని, విద్యుత్ స్తంభాలను ముట్టుకోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

# కంట్రోల్ రూమ్ ను సందర్శించిన కామారెడ్డి జిల్లా. తెలంగాణ జన సమితి అధ్యక్షులు.

కుంబాల. లక్ష్మణ్ యాదవ్
కామారెడ్డి. ప్రజాగొంతుక ప్రతినిధి.సెప్టెంబర్. 01.24



కామారెడ్డి జిల్లా లో నిన్న రాత్రి భారీ వర్షాలు కురుస్తున్న తరుణంలో జిల్లావ్యాప్తంగా సహాయ సహకారాలు ఏ విధంగా జరుగుతున్నాయి అదేవిధంగా ప్రజలకు ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా ప్రభుత్వం అధికారులు ప్రతిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యాప్తంగా ఎలాంటి ఫిర్యాదులు వచ్చాయి దానికి అధికారం ఏ విధంగా స్పందిస్తున్నారు అనే విషయాలపై జిల్లా కలెక్టరేట్ కేంద్రంలో సహాయక సిబ్బందిని కలిసి ప్రజల సమస్యలు తీర్చాలని సంబంధిత హెల్ప్ లైన్ లో అధికారులకు సూచించడం జరిగింది ప్రజలు భయభ్రాంతులకు గురికాకుండా ప్రభుత్వం సహాయం తీసుకోవాలని హెల్ప్ లైన్ కు ఫోన్ ద్వారా సమాచారం అందించి తగిన సహాయం తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రజలను తెలియజేయడం జరిగింది జిల్లా వ్యాప్తంగా ఇలాంటి ప్రాణ ఆస్తి నష్టం తెలియకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను కోరడం జరిగింది జిల్లా కేంద్రంలో లోతట్టు ప్రాంతాలుసందర్శించి మున్సిపల్ పోలీస్ సిబ్బందికి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు కుంభాల లక్ష్మణ్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ 36 వార్డ్ ఇంచార్జ్ దేవుని సూర్యప్రసాద్ రాజు రమేష్ గిరి మొదలు పాల్గొనడం జరిగింది

# విద్యార్థులు చెస్ పోటీలలో పాల్గొని నైపుణ్యం సాధించాలి

ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి చెస్ పోటీలు విజయవంతం
విజేతలకు బహుమతి ప్రధానం చేసిన జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గందూరి కృపాకర్



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: భారతదేశంలో పురాతన కాలం నుండి ప్రాచుర్యం పొందిన చెస్ పోటీలలో నేటి తరం బాలబాలికలు నైపుణ్యం సాధించాలని సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గందూరి కృపాకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని టిటిడి కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి అండర్ - 9,11, 15 బాల బాలికలకు నిర్వహించిన చెస్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదరంగం ఆట విద్యార్థులలో మేధాశక్తిని పెంపొందిస్తుందన్నారు. చెస్ క్రీడాకారులను ప్రోత్సహించి వారిలోని ప్రతిభను వెలికి తీసేందుకు జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చదరంగం పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చెస్ లో రాణించి రాష్ట్ర జాతీయ స్థాయి పోటీల్లో జిల్లాకు మంచి పేరు తేవాలని అన్నారు. పోటీలలో అండర్ 15 బాలుర విభాగంలో మొదటి బహుమతి కె.అనిరుధ్ రాజు, రెండవ బహుమతి సాయి కమల్, మూడవ బహుమతి దీక్షిత్, బాలికలలో మొదటి బహుమతి రమ్య, రెండవ బహుమతి కుషాలి గెలుపొందారు. అండర్ 11 బాలుర విభాగంలో మొదటి బహుమతి రక్షిత్, రెండవ బహుమతి కుషి కృష్ణ, మూడవ బహుమతి దక్షిత్ గెలుపొందారు. బాలికల విభాగంలో మొదటి బహుమతి సహస్ర, రెండవ బహుమతి సాన్వి గెలుపొందారు. అండర్ 9 బాలికల విభాగంలో మొదటి బహుమతి హయగ్రీవ మారుతి, రెండవ బహుమతి సాయి వర్షిత్ గెలుపొందారు. బాలికల విభాగంలో మొదటి బహుమతి సాయి కార్తీక, రెండవ బహుమతి భవిష్య గెలుపొందారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు షిల్డు లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో చెస్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్, గందూరి శ్రీధర్, లింగారెడ్డి, మేడ సాయికుమార్, ఆర్బిటర్ జానయ్య,కుక్కడపు భిక్షం, అనిల్ తదితరులు ఉన్నారు.

# హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య కుటుంబానికి 32 వేల రూపాయల ఆర్థిక సహాయం చేసిన

అందించిన కడ్తాల్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు.
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



ఇటీవల చనిపోయిన కడ్తాల్ మండల కేంద్రం పోలీస్ స్టేషన్లో పనిచేసిన హెడ్ కానిస్టేబుల్ కళ్యాణం మల్లయ్య గారి దశదిన కర్మ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి వారు మండల ప్రజలతో మమేకమై మంచి పేరు తెచ్చుకున్నారని ప్రజల కష్టాలను విన్నపాలను ఓర్పుగా విని తనదైన రీతిలో ఎలాంటి ఎంతటి సమస్యనైనా ఇరువురిని ఒప్పించి సమస్య పరిష్కారానికి కృషి చేసే వారిని మండల ప్రజలతో అవినాభావ సంబంధం ఏర్పరచుకున్న ఉన్నత వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి మల్లయ్య గారు అని విధి నిర్వహణలో గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయిన మల్లయ్య,మంచి వ్యక్తి అని తెలిపారు. వారు చేసిన సేవలు నెమరు వేసుకొని వారి కి ఘన నివాళులర్పించారు అదేవిధంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు అదేవిధంగా కడ్తాల్ మండల బిఆర్ఎస్ పార్టీ తరపున 32 వేల రూపాయలు మల్లయ్య కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు భవిష్యత్తులో కూడా మా పార్టీ తరపున, వ్యక్తిగతంగా మీకు ఎలాంటి సమస్య ఉన్న మేము ఉన్నాము అన్న విషయం మర్చిపోవద్దని వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు ..... ఈ కార్యక్రమంలో ఏసీపీ రంగనాథ్ సీఐ శివప్రసాద్ ఎస్ ఐ వరప్రసాద్ మాజీ జడ్పిటిసి దశరథ్ నాయక్ పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ వైస్ ఎంపీపీ ఆనంద్ మాజీ సర్పంచ్ లక్ష్మి నరసింహా రెడ్డి శారదా బిచ్య మాజీ డైరెక్టర్ లాయక్ అలీ నాయకులు జహంగీర్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు

# శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు

పరిగి ఎమ్మెల్యే టిఆర్ఆర్ కు మంత్రి వర్గంలో చోటు దక్కాలని
కాంగ్రెస్ యువజన అధ్యక్షులు ఉప్పు సోమలింగం



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్ పూర్ గ్రామ కాంగ్రెస్ యువజన అధ్యక్షులు ఉప్పు సోమలింగం,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు షార్వొద్దీన్,ఉపాధ్యక్షులు వేముల రాములు,సోషల్ మీడియా కన్వీనర్ భీం భాస్కర్,కాకి ఆనందం శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శనం చేసుకున్నారు.ఈ సందర్భంగా యువజన అధ్యక్షులు ఉప్పు సోమలింగం,భీం భాస్కర్ మాట్లాడుతూ పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు దక్కాలని స్వామి వారికీ మొక్కుకున్నారు.ముఖ్యంగా తెలంగాణ ఉద్యమ సమయంలో పరిగి ప్రాంతం నుండి ప్రజల పక్షాన నిలబడి రాష్ట్ర అవతరణ కొరకు అహర్నిశలు కృషి చేశారని అన్నారు.పదవుల కొరకు కొంతమంది నాయకులు పార్టీలు మారిన,నమ్ముకున్న పార్టీని, ప్రజలను వదలకుండా కాంగ్రెస్ పార్టీలో ఉన్న రాజకీయ దురంధరుడు,బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి,రైతు బాంధవుడు,ప్రజల అభిమాన నాయకుడు పరిగి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డికి రేవంత్ రెడ్డి మంత్రి మండలిలో చోటు కలిపించి మంత్రి పదవి ఇవ్వాలని మల్లన్న స్వామికి ముడుపులు కట్టినారు.పార్టీ కష్టకాలంలో ఉన్న రోజుల్లోనే వికారాబాద్ జిల్లా అధ్యక్షులుగా ఉండి పార్టీని కాపాడిన ఏకైక నాయకుడు టిఆర్ఆర్ అన్నారు.ముఖ్యంగా వికారాబాద్ జిల్లాలో నాలుగు స్థానాలకు ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీ కైవాసం చేసుకునే విధంగా కష్టపడినారని పేర్కొన్నారు.జిల్లాలో నలుగురు ఎమ్మెల్యేలను అధిక మెజారిటీతో గెలిపించిన ఘనత కూడా రామ్మోహన్ రెడ్డిదేనని కొనియాడారు.జిల్లా మరింతగా అభివృద్ధి చెందాలి,పరిగి నియోజకవర్గం అభివృద్ధి చెందాలి అంటే కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలో టిఆర్ఆర్ కు మంత్రి వర్గంలో చోటు కలిపించాలి.కాబట్టి వికారాబాద్ జిల్లా తరఫున కాంగ్రెస్ కార్యకర్తలు కోరుకునేది ఒక్కటే రామ్మోహన్ రెడ్డికి మంత్రి పదవి రావాలని కాంగ్రెస్ పార్టీ మండల,గ్రామ శాఖ తరుపున వారు శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి సన్నిధిలో స్వామి వారిని కోరినారు.

# సెప్టెంబర్ నెలలోనే అభివృద్ధి పనులకు శంఖుస్థాపన లు

మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా ఆదివారం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెలాఖరు లోపు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన లు జరగనున్నట్లు ఐబీ స్థలంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం చేయనున్నామన్నారు. శంఖుస్థాపన కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కాంగ్రెస్ జాతీయ నేతలు హాజరవుతారని అలాగే రాళ్లవాగు వరద ముంపు రాకుండా కరకట్ట కట్టనున్నట్లు అలాగే ఎత్తిపోతల పథకాలకు శంఖుస్థాపన జరుగుతుందన్నారు. ముల్కల్ల నుంచి బసంత్ నగర్ వరకు గోదావరి నదిపై 375 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం జరుగుతుందన్నారు. రెండవ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం కేంద్రంకు ప్రతిపాదనలు వెళ్లాయని తెలిపారు. 164 కోట్లతో శ్రీనివాస గార్డెన్ నుంచి క్వారీ రోడ్, పాత మంచిర్యాల మీదుగా నాలుగు లైన్ల రహదారి నిర్మాణంకు ప్రతిపాదనలు వెళ్లాయని చెప్పారు. ప్రతి ఒక్కరైతుకు రుణమాఫీ అవుతుందని భరోసా ఇచ్చారు. రెండు లక్షల రూపాయల రుణమాఫీ విషయంలో అపోహలు వద్దని రైతులకు సూచించారు. సాంకేతిక కారణాల వల్ల కొంత జాప్యం జరుగుతోంది తప్ప ఏ రైతుకు నష్టం జరగదని వివరించారు. కొత్త రేషన్ కార్డుల జారీ కూడా ఉంటుందని తెలిపారు. తాను ఏ హొదాలో ఉన్నా నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. మంచిర్యాల నియోజక వర్గంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలను, అవినీతిని సహించబోమని స్పష్టం చేశారు. బీఆరెస్ నేతలు భూ ఆక్రమనదారులకు మద్దతు ఇవ్వడం శోచనీయమని అన్నారు. కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ మంచిర్యాల, నస్పూర్, లక్సెట్టిపేట మున్సిపల్ పరిధిలో కళ్యాణ లక్ష్మీ, షాదీముబారఖ్ చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈసమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, మున్సిపల్ చైర్మన్ రావుల ఉప్పలయ్య తదితర కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# వర్షాలపై జిల్లా ప్రజలను అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి నక్కల లింగారెడ్డి అనుముల మండలం (హాలియా మున్సిపాలిటీ )

ప్రజా గొంతుక న్యూస్ హాలియా : జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి తెలియజేశారు.అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అవసరమైన చోట సహాయ సహకారాలు అందించాలన్నారు.మరో రెండు రోజులపాటు వర్షాలు కురియనున్న దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి మట్టి మిద్దెలు ,కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్న ఇండ్లలో ఎవరు నివాసం ఉండొద్దు మున్సిపల్, గ్రామపంచాయతీ అధికారులకు తెలియజేస్తే అవసరమైతే తక్షణమే వసతి కల్పించడం జరుగుతుంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు, మూసి ప్రాజెక్టుల గేట్లు తెరిచినందున లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ప్రాజెక్టు పరివాహక ప్రాంతాలు, నది పరివాహక ప్రాంతాలలో నీటిలోకి ఎవరు వెళ్లొద్దు .పశువులను సైతం నీటిలోకి తీసుకెళ్లొద్దు ఈత కొట్టేందుకు యువత నదులు ప్రాజెక్టుల వద్ద నీటిలోకి దిగవద్దు మత్స్యకారులు చేపలు పట్టేందుకు నీళ్లలోకి వెళ్ళవద్దు పిల్లలు, పెద్దలు నీటి ప్రాంతాల వద్ద సెల్ఫీలు దిగేవారు అప్రమత్తంగా ఉండాలి వర్షం కారణంగా విద్యుత్ స్థంభములు ఎవరు తాగవద్దని తెలియజేశారు



# అధికారులంతా అప్రమత్తంగా ఉండండి అవసరమైతే తప్పా ప్రజలు ఎవరు బయటకు రావద్దు.

వెంటనే సహాయక చర్యలు చేపట్టండి. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



విస్తారంగా కురుస్తున్న వర్షాలతో రాష్ట్రంలో ప్రభుత్వం రెడ్ అలర్ట్ ప్రకటించిన విషయం తెలిసిందేనని, హుజురాబాద్ నియోజకవర్గంలోని అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాదులోని తన నివాసం నుంచి ఫోన్ సంభాషణలో ఆర్డీవోకి సమాచారం అందించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఇప్పటికే రాష్ట్రం అంతా అతలాకుతలం అవుతుందన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండి ఎలాంటి విపత్తునైనా ఎదుకోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. జమ్మికుంటలోని హౌసింగ్ బోర్డ్ కాలనీతో పాటు హుజురాబాద్ లోని 17వ, 23వ వార్డు ఇప్పటికే జలమయ్యాయని జలమయం అయ్యాయని, వెంటనే ఈ ప్రాంతాలకు సహాయక చర్యలు అందించాలన్నారు. అలాగే నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎలాంటి ఆస్తి నష్టంతో పాటు ప్రాణం నష్టం జరగకుండా చూడాలని ఆదేశించారు. నియోజకవర్గంలోని ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని, అవసరమైతే తప్పా బయటకు రావద్దని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ బావుల దగ్గరికి వెళ్లే రైతులు సైతం చాలా జాగ్రత్తగా ఉండాలని, మోటర్లు ఆన్ చేసే అప్పుడు తడిచేతులతో తాకకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# సీపిఎస్, యూపిఎస్ లను రద్దు చేసి

పాత పెన్షన్ విధానంను అమలు చేయాలి తెలంగాణ ఉద్యోగుల ఐక్య కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో సూర్యాపేటలో ర్యాలీ



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: సిపిఎస్, యుపిఎస్ లను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దించాలని కోరుతూ తెలంగాణ ఉద్యోగుల ఐక్య కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆదివారం ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. 2004 సంవత్సరం తర్వాత ఉద్యోగాల నియామకమైన ఉద్యోగులకు పెన్షన్ రావడంలేదని పెన్షన్ అనేది రాజ్యాంగబద్ధమైన ఉద్యోగుల హక్కు అని అన్నారు. అదే రాజకీయ నాయకులకైతే 2004 సంవత్సరం నుంచి కల్పించారని ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. ఉద్యోగుల తల్లిదండ్రులకు పెన్షన్ కల్పిస్తామని ఇచ్చిన హామీలు ఇంతవరకు నెరవేరలేదని తెలిపారు.

ఇలాంటి సందర్భంలో దేశవ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు తీవ్రంగా వ్యతిరేకిస్తూ సీపిఎస్ వద్దు, యుపిఎస్ వద్దు – ఓపిఎస్ మాత్రమే కావాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమం కోసం సిపిఎస్ ను రద్దు చేసి – ఒపిఎస్ ను అమలు చేయలని అలాగే ఉద్యోగుల పెండింగ్ సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని ఉద్యోగ జేఏసీ నాయకత్వం భావిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిఇజెఏసి సూర్యాపేట చైర్మన్ ఎస్కే జానిమియ, సెక్రెటరీ జనరల్ డా.బి.గోపి ఇతర నేతలు తమ ప్రసంగంలో తెలియ జేశారు. పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా 45 తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల జే.ఏ.సి. నాయకులు టి ఎన్జీవో యూనియన్ జిల్లా కార్యదర్శి దున్న శ్యామ్,పిఆర్ టి యు టిఎస్ జిల్లా అధ్యక్షులు జ్యోతుల చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శి: చింత రెడ్డి రామలింగారెడ్డి పత్రికా సంపాదక వర్గ సభ్యులు , తంగేళ్ల జితేందర్ రెడ్డి,టి ఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్, సోంబాబు, జి. వెంకటయ్య జె,యాకయ్య, టిపిటిఎఫ్ నుండి పుప్పాల వీరన్న, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రేపాక లింగయ్య, పి, వెంకటేశ్వర్లు, టిపిటియు రాష్ట్ర అధ్యక్షులు మట్టపల్లి రాధాకృష్ణ, గుణగంటి కృష్ణ,టియుటిఎఫ్ కస్తూరి కిషన్ ప్రసాద్, అధ్యక్షులు మామిడి అరవింద్, టిఆర్ టిఎఫ్ జిల్లా అధ్యక్షులు గులాం జహంగీర్, టిఎస్ సిపియిఇ జిల్లా అధ్యక్షులు లక్కపాక ప్రవీణ్, గుణగంటి నరసింహ, జి.ప్రసాద్, టి ఎన్జీవో %o% యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కే.శేఖర్, వెంకన్న, అల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజల అప్రమత్తంగా ఉండాలి

ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి.
మన ప్రగతి న్యూస్/ జమ్మికుంట టౌన్



నిన్న నేడు కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. కౌన్సిలర్లందరు వరద ప్రభావం ఎక్కువగా ప్రదేశాల్లో తిరిగి పనుల్లో నిమఘ్నమయ్యారు.మంత్రి పొన్నం,ఇంచార్జి ప్రణవ్ ఆదేశాల మేరకు విపత్తులు వచ్చినప్పుడు ఎదుర్కోవడానికి సిద్ధం.పాడుబడిన ఇల్లు, పాత ఇళ్లల్లో ఉంటున్న వారు ఏమన్నా ఇబ్బందులు జరిగితే స్థానిక మున్సిపల్ కమిషనర్ %d% తహశీల్దార్ %d% కౌన్సిలర్ల కి సమాచారం అందించాలని దేశిని కోటి అన్నారు

## మొదటిసారి ముఖ్యమంత్రి గా చంద్రబాబు నాయుడు

# నేటితో 30 సంవత్సరాలు



సంజయ్ కుమార్ టీడీపీ పెద్ద పల్లి పార్లమెంట్ అధ్యక్షులు

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మొదటి సారిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా భాధ్యతలు చేపట్టి ఈ సెప్టెంబర్ 1వ తేదీతో 29 ఏళ్ళు పూర్తి చేసుకొని 30 సంవత్సరం లోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా.. మందమర్రి రాష్ట్ర పార్టీ కార్యాలయం లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు అనంతరం మాట్లాడుతూ రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రము లో స్థానిక సంస్థ ఎన్నికల్లో రాష్ట్ర స్థాయి లో పోటీ కి నాయకులు సిద్ధంగా ఉన్నారు అదే విధంగా టీడీపీ లో భారీ చేరికలు కూడా ఉంటాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంటు ఇంచార్జ్ బి సంజయ కుమార్ మందమర్రి పట్టణ అధ్యక్షులు వాసాల సంపత్. . పట్టణ మహిళా అధ్యక్షులు. ఆర్ జయ సుకన్య. పట్టణ మహిళా ప్రధాన కార్యదర్శి కమల .సీనియర్ నాయకుల.కవిత. భాగ్య. వోడనాలా సత్యనారాయణ.అఖిల్, సందీప్, వినోద్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పర్యటించిన జిల్లా కలెక్టర్. ఆశీష్ సంఘ్వాన్.

కామారెడ్డి. ప్రజాగొంతుక ప్రతినిధి. సెప్టెంబర్ 01.24.

జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి అధిక వర్షాల ప్రభావము ను పరిశీలించి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. నిజంసాగర్ మండలంలోని నాగమడుగు లోలెవెల్ వంతెన ప్రాంతాన్ని పరిశీలించారు. వంతెన పై నుండి వర్షం నీరు కొంచెం పారుతుండడంతో తాసిల్దార్ ను అప్రమత్తం చేసి నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి నీరు వచ్చిన, మళ్లీ అధికంగా వర్షం కురిసిన వంతెన పై నుండి ప్రమాదకరంగా నీరు ప్రవహించే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండి నీరు ఎక్కువ ప్రవహిస్తే బ్యారి కేడింగ్ ఏర్పాటు చేసి వాహనాల రాకపోకలను ఆపివేయాలని, మండలంలోని అన్ని ప్రాంతాల ప్రజలను అధిక వర్షాలపై అప్రమత్తం చేయాలని తాసిల్దారు బిక్షపతిని ఆదేశించారు. లింగంపేట మండలంలో నాగారం కోర్పులు గ్రామాల మధ్యలో గల బ్రిడ్జిని పరిశీలించారు. వర్షం నీరు బ్రిడ్జిపై నుంచి పారే అవకాశం కనిపించడంతో ప్రజలు రాకపోకలు చేయకుండా వెంటనే ఆపివేయాలని, గిరిగిద్దెల గ్రామంలో ఇళ్లలోకి వర్షం నీరు రావడానికి గమనించిన కలెక్టర్ తాత్కాలికంగా ఊరి బయటనుంచి నీరు వెళ్లేలా ఏర్పాట్లు చేయాలని అదేవిధంగా మండలంలోని ఏ ప్రాంతంలో కూడా అధిక వర్షాల వల్ల ప్రజలు ఇబ్బంది పడకుండా అవసరమైన ఏర్పాటు చేయాలని తాసిల్దార్ రాజ నరేందర్ ను ఆదేశించారు. అనంతరం కామారెడ్డి పట్టణంలోని నిజం సాగర్ రోడ్లో డ్రైనేజీలో నీరు నిలిచి ఉండడంతో వెంటనే నీటిని క్లియర్ చేయాలని, పెద్ద చెరువు అలుగుపారి కిందికి నీరు ప్రవహిస్తుండడంతో కింది ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసి ఇండ్లలోకి పెద్ద చెరువు నీరు రాకుండా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా అధిక వర్షంతో పట్టణంలో ఎలాంటి అవంచనీయ సంఘటన జరగకుండా మున్సిపల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలకు సేవ చేయాలని మున్సిపల్ కమిషనర్ సుజాతను ఆదేశించారు. ఈ కార్యక్రమం కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ ఇందుప్రియ, కామారెడ్డి ఆర్డీవో రంగనాథరావు తదితరులు ఉన్నారు.



## దోమ పెద్ద చెరువు తూము రంధ్రం పడి వృధాగా వెళుతున్న నీరు..





ఉన్నతాధికారులు స్పందించాలి
ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్

దోమ పెద్ద చెరువు తూము రంధ్రం గుండా పెద్ద మొత్తంలో వృధాగా నీరు పోవడం జరుగుతుంది. తూమును గమనించి రంధ్రం నుండి వృధాగా పోతున్న నీరు రైతులు చూసి. చెరువు నిండిన ఆనందం కన్నా వృధాగా పోతున్న నీరుని చూసి గ్రామస్తులు వాపోతున్నారు. ఇట్టి విషయాన్ని ఉన్నత అధికారులకు వెంటనే పట్టించుకోని తూము నుండి పోతున్న వాటర్ ని అరికట్టాలి. తూము నుండి వృధాగా పోతున్న నీరు. ప్రస్తుతం వేసుకున్న పంటలను నష్టం చేస్తుందని గ్రామస్తులు తెలియజేస్తున్నారు. ఈ విషయాన్ని ఇరిగేషన్ డిపార్ట్మెంట్ మరియు రెవెన్యూ సిబంది. వెంటనే గమనించి దానికి అనుగుణంగా తూము రంధ్రాన్ని బంద్ చేయాలని రైతులు కోరారు..

## మురికి కాలువలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు



వర్షపు నీరు ఇండ్లలోకి లోకి చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి 16 వ వార్డు ఎస్టి కాలనీ లో మురికి కాలువలు లేకపోవడంతో వర్షపు నీరు ఇండ్లలోకి లోకి చేరి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది.తద్వారా ఇళ్లలోకి విషపురుగులు, పాములు వంటివి రావడంతో భయభ్రాంతులకు గురవుతున్నారు.పిల్లలు కు పెద్దలకు జ్వరాల బారిన పడి ఆసుపత్రి పాలవుతున్నారు. గతంలో ఇట్టి సమస్యను ఎన్నో మార్లు స్థానిక కౌన్సిలర్, అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదు. ఫిర్యాదు చేసిన సమయంలో చుట్టపు చూపుగా వచ్చి చూసి వెళ్ళారే తప్ప సమస్య పరిష్కరించలేదని తెలుపుతూ మా యందు దయ తలచి మాకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## త్రినిటి విద్యాసంస్థలలో ఉపాధ్యాయ దినోత్సవం

ప్రజా గొంతుక న్యూస్ చౌటుప్పల్




యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని త్రినిటీ విద్య సంస్థలలో ఉపాధ్యాయ దినోత్సవమును ముందస్తుగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల కుటుంబాలని యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాధికారి కానుగుల నరసింహ మున్సిపల్ చైర్మన్ వెన్రెడ్డి రాజు మండల విద్య అధికారి నాగ వర్ధన్ రెడ్డి త్రినిటీ విద్య సంస్థల చైర్మన్ కేవీబీ కృష్ణారావు డైరెక్టర్ కం ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల గాంధీ గ్లోబల్ ట్రస్ట్ యానల ప్రభాకర్ మున్సిపల్ అధ్యక్షురాలు వెన్రెడ్డి సంధ్య సంయుక్తంగా నూట డెబ్బై యెనిమిది మంది త్రినిటీ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా అధికారి జాతి నిర్మాణంలో మొట్టమొదటి ముఖ్య పాత్ర ఉపాధ్యాయులదే అని,ఈ ఉపాధ్యాయులను సన్మణించటమే నాకు గర్వ కారణమని , మనం సీలవంతమున సంస్కారవంతమైన , భావి భవిత పౌరులను నిర్మిస్తున్నామని అందుకు మనం అందరం గర్వించాలని కోరుతున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రప్రథమ పౌరుడు వెన్రెడ్డిరాజు గారు ఇలాంటి కార్యక్రమాలు త్రినీట్లో మాత్రమే సాధ్యమని , రాష్ట్రంలో ఎక్కడ ఇలాంటి కార్యక్రమాలు జరగ లేదని, ఇలాంటి కార్యక్రమంలో అన్ని పాఠశాలలోని ఉజ్జిని మంజుల ఉపాధ్యాయులను ఉత్చహపరచాలని కోరుకుంటున్నానని అన్నారు.కార్యక్రమంలో డైరెక్టర్ కం ప్రిన్సిపాల్ ఉజ్జిని మంజుల ఉపాధ్యాయుల విలువలను గుర్తు చేస్తూ ఉపాధ్యాయుడు అంటే విద్యార్థులను జ్ఞానసీలులు,ఉన్నత స్థాయి లో నిలుపు వారు ,రాముడిలా శౌర్యవంతులుగా తీర్చి దిద్దలని,ఆ దిశలో మనం అందరం పని చేద్దామని కోరుకున్నారు.

## ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట 01/09



హనుమకొండ జిల్లా శాయంపేట మండలం లోని 1990-1991 సంవత్సరంలో శాయంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఎస్ వి కె కె ఫంక్షన్ హాల్ లో ఘనంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు ఈ సందర్భంగా 33 ఏళ్ళ తర్వాత ఒకరినొకరు తమ యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకుని తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని తమతోపాటు చదువుకొని అమరులైన విద్యార్థులకు విద్యాబుద్ధులు బోధించి మరణించిన గురువులను గుర్తు చేసుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు విద్యార్థి దశలో తాము చేసిన చిలిపి చేష్టలను గుర్తు చేసుకున్నారు పాత స్నేహితులు ఒకచోట కలిస్తేనే చాలా సంతోషిస్తారు అలాంటిది ఎప్పుడో చదువుకొని చాలా ఏళ్ల తర్వాత కలిస్తే ఆ సంతోషానికి వదులు ఉండవు ఇలా తమకు తాము పరిచయ కార్యక్రమం కొనసాగించారు అనంతరం తమకు విద్యాబుద్ధులు బోధించిన ఉపాధ్యాయులు రవ్వ అంజయ్య, జిల్లెల సదానందం, పార్వతిదేవి, ఎతిపతి సత్యనారాయణ, ఎల్లుండి సుదర్శన్, భక్తి సదానంద రావు, జి చంద్రమౌళి, సముద్రాల భాషా చార్యులు, కాగిత శ్రీనివాస్ లోను పూలమాలలు శాలువా మొమెంటులతో సత్కరించారు ఈ కార్యక్రమంలో నిర్వాహక కమిటీ కన్వీనర్ చాగంటి స్వామి, కో కన్వీనర్స్ బాసాని విద్యాసాగర్, కాళేశ్వరపు ఇందిరా, కోశాధికారులు వైనాల కుమారస్వామి ,చిట్టి రెడ్డి మంజుల, కోఆర్డినేటర్ కందకట్ల గణేష్, కూరాకుల రవి ,కోమటి శేఖర్ ,సామల సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

# జమ్మికుంట శివాలయం లో నిత్య అన్నదానం



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్

అన్నపూర్ణ సేవా సమితి వారి ఆధ్వర్యంలో శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం బొమ్మల గుడి జమ్మికుంటలో గత రెండు సంవత్సరముల నుండి అన్నదానము దాతల సహాయ సహకారాలతో నిర్వహించబడుచున్నది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలలో సహితం అన్నదానం నిర్వహించబడుచున్నది అన్నపూర్ణ సేవా సమితి వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలు అందరికీ అష్ట ఐశ్వర్య సుఖ సంతోషాలు కలగాలని శివపార్వతుల దీవెనలు కలగాలని అన్నపూర్ణ సేవా సమితి వారు ఆకాంక్షించారు.

# .వలిగొండ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

వాకిటి అనంతరెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు
భువనగిరి సెప్టెంబర్ 1 ప్రజా గొంతుక ప్రతినిధి



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మండల ప్రజలు భారీ వర్షాల నేపథ్యంలో వలిగొండ పట్టణ మండలం ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని . యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు వాటికి అనంతరెడ్డి మాట్లాడుతూ. ప్రజలు ముఖ్యంగా ఆలోచించవలసిన కొన్ని సూచనలు శిథిలావస్థలో ఉన్న. కూరుకుపోయిన ఇండ్లలో నివసించవద్దని. విద్యుత్ స్తంభాల కు దూరంగా ఉండాలని. బట్టలు ఇనుప వైర్లపై ఆరబెట్టకూడదని. రైతులు వ్యవసాయ బావుల వద్ద జాగ్రత్తగా ఉండాలని. అత్యవసరమైతేనే తప్ప బయటకి రావద్దని. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు ఎదుర్కొనే సమయంలో వెంటనే పై అధికారులకు సమాచారం అందించాలని .మండల ప్రజలను కోరినారు.

# అగ్ని ప్రమాద కుటుంబానికి అండగా పాస్టర్లు



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

అగ్ని ప్రమాదం ఇల్లు, సర్వం కోల్పోయిన కుటుంబానికి దుమ్ముగూడెం మండలం పాస్టర్లు అండగా నిలిచి సహాయం చేశారు. మండల పరిధిలోని మంగువాయి బాడవ గ్రామానికి చెందిన పోడియం సురేష్ ఇల్లు ఐదు రోజుల క్రితం విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో కాలిపోయిన సంఘటన తెలుసుకున్న దుమ్ముగుడెం మండల పాస్టర్ల బృందం ఆదివారం సురేష్ కుటుంబాన్ని పరామర్శించి వారికి 2000 రూపాయలు నగదు బియ్యం, దుప్పట్లు, వంట పాత్రలు, నిత్యసర వస్తువులు అందించారు. ఈ కార్యక్రమంలో కె.దానియల్, యం. క్రిస్తుదాస్, కె ముత్తయ్య ఉబ్బా జీవన్ బాబు, కె. జోసెఫ్, ఎస్. టిమోతీ, మోస, వి. దేవదాస్, వసంతరావు వంశీ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

ప్రజా గొంతుక న్యూస్ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ టౌన్ నందు అక్రమంగా బెల్ట్ షాప్ నిర్వహింస్తున్న వంకాయలపాటి రామకృష్ణ కిరణం షాప్ ను పోలీసులు తనిఖీ చేయగా 6.5 లీటర్ల లిక్కర్ ను స్వాధీనం చేసుకొని కేసు నామోదు చెయ్యడం జరిగిందని,ఎవరైన చౌటుప్పల్ మండల పరిదిలో అక్రమంగా మద్యం అమ్మినట్లు అయితే క్రిమినల్ కేసులు చెయ్యబడును. మద్యం అక్రమంగా అమ్మినట్లు అయితే వారి వివరాలు 8712662481 కు తెలియపరచగలరు.వారి వివరాలు గోప్యంగా వుంచబడుననీ పోలీసు అధికారులు తెలియజేశారు.

# భారీ వర్షాలకు ములుగు జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు




మంగపేట // ప్రజా గొంతుక // సెప్టెంబర్ (01) : రానున్న రెండు రోజులు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. కాబట్టి ములుగు జిల్లా ప్రజలు అప్రమత్తంగాలి ఉండాలి,అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని,తడిచిన చేతులతో కరెంట్ స్విచ్ బోర్డులను,కరెంట్ స్తంబాలను తాకవద్దు. రాబోయే రెండు రోజులు భారీ వర్షాలు ఉన్నట్లు వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో పొంగి పొర్లుతున్న చెరువులను, వాగులను లిచూడటానికి బయటికి వచ్చి ప్రమాదాల బారిన పడవద్దని, సెల్ఫీల పేరిట ప్రమాదం కొని తెచ్చుకోవద్దని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరారు.. ఈ సమయంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరుతున్నాను అన్నారు

## సింగితాం రిజర్వాయర్ ను సందర్శించిన. బాన్సువాడ సబ్ కలెక్టర్. కిరణ్మయి.



కామారెడ్డి /బాన్స్ వాడ. ప్రజా గొంతుక సెప్టెంబర్. 01.24.

బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి కొప్పిశెట్టి బాన్సువాడ డివిజన్ లోని అహ్మద్ నగర్ మండలంలో గల సింగితం రిజర్వాయర్ ను సందర్శించి వాటర్ ఫ్లో ను పరిశీలిచారు. అనంతరం మండలంలో అధిక వర్షాల గురించి తహసీల్దార్ సవాయి సింగ్ ను అడిగి ఎక్కడైనా వర్షానికి ఇండ్లు దెబ్బతిన్నాయా, వంతెనల పైనుండి నీరు ప్రవహిస్తుందా అని అడిగి మండలంలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం కలుగకుండా చెర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# నాగార్జున సాగర్ 26 గేట్లు ఎత్తివేత

(ప్రజా గొంతుక న్యూస్) నాగార్జున సాగర్ నియోజక వర్గం ప్రతినిధి// షేక్ షాకీర్//నల్లగొండ జిల్లా

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ జలాశయానికి రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. ఎగువ ప్రాంతంలోని ఆల్మట్టి, జూరాల, శ్రీశైలంప్రాజెక్టులు పూర్తిస్థాయిలో నిండుకుండ లా తలపిస్తుండడంతో అక్కడి ప్రాజెక్టు అన్ని గేట్లను ఎత్తి దిగువకునీటిని విడుదలచేస్తున్నారు. దీంతో సాగర్ జలాశయానికి భారీ ఎత్తున వరద నీరు వచ్చి చేరుతుంది. సాగర్ జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 590.00 అడుగులు కాగా ప్రస్తుతం 588.90 అడుగులకు చేరింది. దీనితో సాగర్ డ్యామ్అధికారులు అప్రమత్తమై సాగర్ 26 క్రస్టుగేట్లు 14 గేట్లు 10 అడుగులమేర,12 గేట్లు 15 అడుగుల మేర ఎత్తి 5,00,000 క్యూసె క్కుల నీటిని దిగువకువిడుదల చేస్తున్నారు.2019 లోసాగర్జలాశయానికి 7,50,000 క్యూసెక్కుల గరిష్ట స్థాయిలో వరదనీరురాగ ,5సంవత్సరాల తరువాత ఇప్పుడు 2024 లో 5,00,000 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరు తుంది. గంట ,గంటకు వరదఉధృతి పెరుగుతుండడంతో డ్యామ్ అధికారులు అడు గులు పెంచుతూ, సాగర్ జలాశయం నుండి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ ప్రాంత రైతులను, ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. సాగర్ దిగువ ప్రాంతంలోని మత్స్యకారు లు చేపల వేటకు వెళ్లకూ డదని రెవెన్యూశాఖ అధికారులు ఆదేశాలు జారీచేశారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు ఎప్పటికప్పుడు పరిస్థితు లకు అనుగుంగా భద్రత చర్యలు చేపడుతూ స్థానిక అధికారులను24 గంటలు అందుబాటులోఉండాల ని ఆదేశాలుజారీచేశారు. అప్రమత్తంగాఉండాలని తెలిపారు. ప్రజలకు ఏలాం టి ఇబ్బందిఉన్న 100కు సమాచారం ఇవ్వాలని జిల్లాఎస్పీ వెల్లడించారు.



## గౌడుగౌను పల్లి వాగును సందర్శించిన

# ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ముఖ్యంగా వాహనదారులు,రైతులు, ప్రయాణికులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని అన్నారు.
విద్యుత్ స్తంభాలు,ట్రాన్స్ఫార్మర్లు, ముట్టుకోకుండా ఉండాలన్నారు.
ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్

దోమ మండల పరిధిలోని గౌడుగౌను పల్లి వాగును పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారు పరిశీలించారు.గౌడుగౌను పల్లి వాగు రోడ్డుపై నుంచి ప్రవహించడంతో పరిగి-రాఘవపూర్-మహబూబ్నగర్ మార్గలకులో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.దోమ-పాలేపల్లి గ్రామల మీదుగా రాకపోకలు సాగించాలని ఎమ్మెల్యే గారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఎలాంటి సమస్య రాకుండా నీటి ప్రవాహం వద్ద పోలీసు అధికారులను,గ్రామపంచాయతీ సిబ్బందిని ఉంచామన్నారు.అవసరమైతే తప్ప ఇళ్లలో నుంచి బయటకు రాకూడదని,ముఖ్యంగా వాహనదారులు,రైతులు, ప్రయాణికులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని అన్నారు.విద్యుత్ స్తంభాలు,ట్రాన్స్ఫార్మర్లు,ముట్టుకోకుండా ఉండాలన్నారు.

## జిట్టా బాలకృష్ణారెడ్డి త్వరగా కోలుకోవాలని

# అభిమానుల పాదయాత్ర




ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

తెలంగాణ ఉద్యమ నాయకులు జిట్టా బాలక్రిష్ణ రెడ్డి గత కొంత కాలంగా అనారోగ్యం కారణంగా యశోద ఆస్పత్రిలో చేరారు. అతను తిరిగి సంపూర్ణ ఆరోగ్యం తో త్వరగా కోలుకోవాలని భువనగిరి ఎల్లమ్మ తల్లి దేవాలయం నుండి యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయం పాదాల వరకు జిట్టా బాలక్రిష్ణ రెడ్డి అభిమానులు పాదయాత్ర చేశారు. ఈ కార్యక్రమం లో జిట్టన్న ఆత్మీయులు శ్రేయోభిలాషులు బెల్లి చంద్రశేఖర్ యాదవ్, చింతల లక్ష్మీనారాయణ, సోమారపు శంకర్ , ఆది నారాయణ, కడెం శేఖర్, చిలుమల రాంరెడ్డి, కస్తూరి పాండు, సేవర్తి మధు, శంకర్ రెడ్డి, కొత్త శివాజీ, కాసాని వినోద్, గాండ్ల రవి, బుశపాక కొండల్, రాసాల భాగ్యరాజ్ , బెల్లి మధుకర్, సిలివేరు మధు, దర్గాయ్ గణేష్, తుమ్మల దశరథ, అన్నంపట్ల నవీన్ , మట్ట బాలకృష్ణ, వేమన్ రెడ్డి, రొయ్యల పవన్ , జిట్ట బాలక్రిష్ణ రెడ్డి అభిమానులు, ఆత్మీయులు తదితరులు పెద్ద సంఖ్యలో పాదయాత్ర లో పాల్గొన్నారు

# ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించిన మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఐపీఎస్





ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా ఆదివారం డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించి అక్కడ బందోబస్తు చర్యలు ప్రస్తుత నీటి ప్రవాహం వివరాలు ప్రాజెక్ట్ గురించి తెలుసుకోవడం జరిగింది. ప్రస్తుతం ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుండి దిగువకు 1.44 లక్షల క్యూ సెక్ ల వాటర్ విడుదల చేయడం జరుగుతుంది. దిగువ ఉన్న ప్రతి ఒక్కరు కూడా అప్రమత్తంగా ఉండి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల పట్ల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. పొంగుతున్న వాగులు, నిండి ఉన్న చెరువు వల్ల ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, నీటి ప్రవాహం ఉన్న వంతెనలు, రోడ్ల వద్ద రాకపోకలు నిలిపి వేయాలని ఆదేశించారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, వరద నీరు వచ్చే లోతట్టు ప్రాంతాలలోని గ్రామాలను గుర్తించి అవసరమైన మేర ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

డీసీపీ వెంట హాజీపూర్ ఎస్ఐ గోపతి సురేష్ సిబ్బంది పాల్గొన్నారు

# జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేసేందుకు కృషి.

జర్నలిస్టుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి. త్వరలో సీఎం రేవంత్ రెడ్డి తో జర్నలిస్టుల ఆత్మీయ సభ
సూర్యాపేటలో టి యు డబ్ల్యూ జే,ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సమావేశం




ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: హైదరాబాదులో సెప్టెంబర్ చివరి వారంలో జర్నలిస్టుల ఆత్మీయ సభ నిర్వహించాలని టియు డబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్ణయించింది. ఆదివారం సూర్యాపేటలో రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ ఆలీ అధ్యక్షతన టీయూడబ్ల్యూజే,ఐజేయు రాష్ట్ర మొదటి కార్యవర్గ సమావేశంలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు ఆరోగ్య పథకం వంటి అంశాలపై సమావేశం సుదీర్ఘంగా చర్చించి కార్యవర్గం పలు నిర్ణయాలను తీసుకుంది. సమావేశానికి ఐజేయు జాతీయ అధ్యక్షులు మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామనారాయణ, రాష్ట్ర మాజీ అధ్యక్షులు నంగునూరు శేఖర్, ఐజేయు నాయకులు మాజీద్, కల్లూరి సత్యనారాయణ హాజరయ్యారు. రాష్ట్రంలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు ప్రధాన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకు వచ్చేందుకుగాను రాష్ట్ర యూనియన్ ప్రతినిధి బృందం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసేందుకు నిర్ణయించింది సమ్మేళనానికి హైదరాబాదులో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యమంత్రిని ప్రతినిధి బృందం ఆహ్వానించాలని సమావేశం నిర్ణయించింది.యూనియన్ సలహాదారుగా శ్రీనివాస్ రెడ్డి టీయూడబ్ల్యూజే రాష్ట్ర యూనియన్ సలహాదారుగా మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్ణయం తీసుకుంది అలాగే యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయుడు కె రాములను నియమిస్తూ సమావేశం ఏకగ్రీవంగా నిర్ణయించింది త్వరలో రాష్ట్రస్థాయి యూనియన్ విస్తృత కార్యవర్గ సమావేశం నిర్వహించి ఆత్మీయ సమ్మేళనం తేదీని వేదికను ఖరారు చేయాలని నిర్ణయించింది రాష్ట్రంలోనీ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు లభించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని ఇప్పటికే స్థల కేటాయింపు జరిగిన చోట వాటిని జర్నలిస్టులకు స్వాధీన పరచాలని ప్రభుత్వాన్ని కోరింది సమావేశంలో యూనియన్ బలోపేతానికి సంబంధించి పలు నిర్ణయాలను తీసుకుంది ప్రధానంగా యూనియన్ నూతన కార్యవర్గంలోకి పలు సభ్యులను నామినేట్ చేయడంతో పాటు పలు కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించిన సమావేశం కన్వీనర్లను ఏకగ్రీవంగా ఎన్నుకుంది రాష్ట్ర కార్యవర్గంలోకి ఇద్దరు సీనియర్ మహిళ జర్నలిస్టులు ఆజిత రాజేశ్వరిఇద్దరు మహిళల కిరణ్ తో పాటు సీనియర్ పాత్రికేయుడు బొమ్మ గాని కిరణ్ సభ్యులు గా నామినేట్ మినేట్ చేసుకున్నట్లు సమావేశం ప్రకటించింది. ఇలా ఉండగా రాష్ట్రంలో ఇటీవల మృతి చెందిన జర్నలిస్టులకు సమావేశం సంతాపం వ్యక్తం చేసింది. రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు మిక్కిలినేని శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బంటు కృష్ణ గౌడ్,, శిగ శంకర్ గౌడ్, రాజేష్, బత్తుల మల్లికార్జునరావు, రెబ్బ విజయ్, రామకృష్ణ, నరేందర్, జనార్ధన్, కొండ శ్రీనివాసరావు, ఉయ్యాల నరసయ్య, కొండ్లె కృష్ణయ్య, బాదె రాము, తండు వెంకన్న, మల్లేష్, నాగరాజు, శ్యాంసుందర్, చందన్, సైదులు, శ్రీనివాస్ రెడ్డి నాగరాజు సైదులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్
ఈనెల 4వ తేదీ వరకు దరఖాస్తులు, 6న డెమో, ఇంటర్వ్యూలు



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులలో గెస్ట్ లెక్చరర్లుగా పని చేసేందుకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. కళాశాలలో ఇంగ్లీష్-1, కామర్స్ టాక్సేషన్-1, బాటనీ-1, జువాలజీ-2 పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. సంబంధిత సబ్జెక్టుల్లో పీజీలో 55% మార్కులతో పాటు పీహెచ్డీ అర్హత కలిగిన వారికి ప్రథమ ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. పీహెచ్డీ లేనిపక్షంలో నెట్ అర్హత కలవారికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. నెట్ తర్వాత స్లెట్ లేదా సెట్ అర్హత గల వారిని తీసుకుంటామని స్పష్టం చేశారు. పై అర్హతలు గలవారు గల అభ్యర్థులు లేని పక్షంలో సంబంధిత సబ్జెక్టులో పీజీలో 55% మార్కులు ఉన్నవారిని పరిగణలోకి తీసుకుంటామని చెప్పారు. డిగ్రీ స్థాయిలో బోధన అనుభవానికి ప్రాధాన్యం ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులకు ఆంగ్లమాధ్యంలో బోధించవలసి ఉంటుందని స్పష్టం చేశారు.4 వరకు దరఖాస్తులు.. 6న డెమో, ఇంటర్వ్యూలుగెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు 1వ తరగతి నుంచి డిగ్రీ వరకు బోనఫైడ్ అండ్ కండక్ట్ సర్టిఫికెట్లతోపాటు టెన్త్, ఇంటర్, డిగ్రీ, పీజీ, పిహెచ్డి, నెట్, సెట్ తదితర ధ్రువీకరణ పత్రాల జిరాక్స్ లతోపాటు ఆధార్ కార్డు, లోకల్ సర్టిఫికెట్ జిరాక్స్ ప్రతులను దరఖాస్తుతో పాటు జత చేయాలని వివరించారు. ఇట్టి దరఖాస్తులను బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని కార్యాలయంలో ఈనెల 4వ తేదీ శుక్రవారం సాయంత్రం 4 గంటల లోపు అందజేయాలని సూచించారు. అభ్యర్థులకు ఈనెల 6వ తేదీన శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి బెల్లంపల్లి ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో డెమో మరియు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. అభ్యర్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని సూచించారు.

# భారీ వర్షాల వలన వచ్చే వరదల అవగాహన మరియు పోలీస్ వారి భద్రతా సలహాలు

ఏఎస్పీ ఏటూరునాగారం

మంగపేట // ప్రజా గొంతుక // సెప్టెంబర్ (01): ములుగు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో భారీ వర్షాలు మరియు వరదలు సంభవించే అవకాశం ఉందని ఇటీవలి వాతావరణ సూచనల దృష్ట్యా, ఏటూరునాగారం పోలీసులు రాబోయే 48 గంటల్లో ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని మరియు భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ముఖ్య సలహా పాయింట్లు:అనవసర ప్రయాణాన్ని నివారించండి: నివాసితులు అనవసరమైన ప్రయాణాలను నివారించాలని సూచించారు, ముఖ్యంగా వరదలకు గురయ్యే ప్రాంతాలలో. ఇంటి లోపల ఉండడం మీ భద్రతను నిర్ధారించడంలో సహాయపడుతుంది మరియు అత్యవసర సేవలు మరింత సమర్థవంతంగా పనిచేయడానికి అనుమతిస్తుంది.సమాచారంతో ఉండండి: స్థానిక వార్తా ఛానెల్‌లు, అధికారిక ప్రభుత్వ వెబ్‌సైట్‌లు మరియు వాతావరణ యాప్‌ల వంటి విశ్వసనీయ మూలాల ద్వారా తాజా వాతావరణ నివేదికలు మరియు వరద హెచ్చరికలతో అప్‌డేట్‌గా ఉండండి.అత్యవసర సంసిద్ధత: మీకు ఆహారం, నీరు, మందులు మరియు ముఖ్యమైన పత్రాలు వంటి ముఖ్యమైన సామాగ్రి సురక్షితమైన మరియు అందుబాటులో ఉండే ప్రదేశంలో ఉన్నాయని నిర్ధారించుకోండి. సమీప ఎమర్జెన్సీ షెల్టర్‌లు మరియు తరలింపు మార్గాలతో మిమ్మల్ని మీరు పరిచయం చేసుకోండి.కమ్యూనిటీ విజిలెన్స్: మీ పొరుగువారి కోసం, ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు మరియు ప్రత్యేక అవసరాలు ఉన్నవారి కోసం చూడండి. అవసరమైతే సహాయం అందించండి మరియు ఏదైనా అత్యవసర పరిస్థితిని వెంటనే అధికారులకు నివేదించండి.భద్రత మొదటిది: వరదలు ఉన్న రోడ్లు లేదా తక్కువ స్థాయి వంతెనల వంతెనలను దాటడానికి ప్రయత్నించవద్దు. వరదనీటి లోతు మరియు వేగం మోసపూరితంగా మరియు ప్రమాదకరంగా ఉండవచ్చు.ఏటూరునాగారం పోలీసులు స్థానిక అధికారులు మరియు అత్యవసర సేవలతో కలిసి పరిస్థితిని పర్యవేక్షించడానికి మరియు సకాలంలో సహాయం అందించడానికి పని చేస్తున్నారు. మా సంఘం యొక్క భద్రత మరియు శ్రేయస్సును నిర్ధారించడంలో మీ సహకారం మరియు అప్రమత్తత చాలా కీలకం.ఛత్తీస్‌గఢ్ నుంచి హైదరాబాద్ వైపు వచ్చేవారు భూపాలపల్లి మార్గం గుండా రావాలి.ఏదైనా అత్యవసర పరిస్థితుల కోసం, దయచేసి స్థానిక పోలీసు స్టేషన్‌ను సంప్రదించండి లేదా ఎమర్జెన్సీ హెల్ప్‌లైన్ నంబర్ 100కి డయల్ చేయండి.సురక్షితంగా మరియు అప్రమత్తంగా ఉండండి.

# వైభవంగా నందీశ్వరుడి అభిషేక మహోత్సవం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శ్రావణ మాస కృష్ణపక్ష త్రయోదశి సందర్భంగా పట్టణంలోని జూనియర్ కాలేజీ సెంటర్ లో కొలువై ఉన్న శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో నందీశ్వరుడికి వైభవంగా అభిషేక మహోత్సవాన్ని నిర్వహించారు. కార్తీక మాస ముగింపు సందర్భంగా నందీశ్వరుడికి అభిషేకం నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్న నేపథ్యంలో శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు వెంకటరత్నం ఆధ్వర్యంలో అశేష సంఖ్యలో హాజరైన భక్తజనం సమక్షంలో గోవుపాలుతో పాటు పసుపు కుంకుమ గంధం విభూది మిశ్రమం కలిగిన జలంతో అభిషేకించి భక్తుల సహస్ర గోత్రనామ లతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేక మహోత్సవానికి హాజరైన భక్తులందరికీ స్వామివారి తీర్థ ప్రసాదాలను ఆలయ కమిటీ వారు అందించగా ఆలయ అర్చకులు భైరవ పట్ల వీర వెంకటరత్నం ఆచార్యులు మాట్లాడుతూ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ని పూజించిన భక్తులకు సకల సంతోషాలు శుభాలు కలుగుతాయని అన్నారు. శ్రావణమాస ముగింపు ప్రదోషకాల త్రయోదశి సందర్భంగా నందీశ్వరుడికి అభిషేకించడం ద్వారా సర్వ దోష నివారిణి కలుగుతుందని భక్తుల విశ్వాసం అని దాని అనుసారం ఆలయ ఆవరణలోని నందీశ్వరుడికి భక్తుల సమక్షంలో అభిషేక మహోత్సవం వైభవంగా నిర్వహించామని స్పష్టం చేశారు. దివంగత మాగంటి సూర్యం కుటుంబ సభ్యుల చే నిర్మించిన శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు సౌకర్యాలను కల్పిస్తూ అభివృద్ధి చేస్తున్నామని ప్రత్యేకించి సోమ మంగళ గురు వారాలలో భక్తుల సందర్శన అంతకంతకు పెరుగుతుందని సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించే భక్తుల సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతుందని తెలియజేశారు.

# గొర్రెల మేకల పెంపకందారులకు విజ్ఞప్తి

రామారెడ్డి. ప్రజా గొంతుక సెప్టెంబర్. 01.24.

గత రెండు రోజులుగా ఉరుములు మెరుపులతో భారీగావర్షాలు కూరుస్తున్నాయి. మన గొర్రెలు మేకలు ఉన్న దగ్గర ఎక్కువగా పిడుగులు పడే అవకాశం ఉంటుంది కాబట్టి గొర్రెలను మేపుటకు పోయినప్పుడు తుమ్మచెట్ల క్రింద తాడిచేట్లక్రింద ఎట్టి పరిస్థితిలో గొర్రెలను ఆపకూడదు అక్కడడక్కడ చిన్న చిన్న వాగులు వంకల వద్ద చిన్నవే కదా అని నిర్లక్ష్యం చేయకండి వరుదల ఉధృతం అర్థం కాదు, కావున గొర్రెల మేకల పెంపకందారులు జాగ్రత్తగా ఉండాలి అవసరంమనుకుంటే ఏటిగడ్డలపై జీవాలను ఉండనివ్వండి. ఇంక రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉంటుంది అంటున్నారు కావున జాగ్రత్తగా ఉండాలని కోరుకుంటున్నాను

చెలిమేటి గంగాధర్ కురుమ పోసానిపేట్ గ్రామం కామారెడ్డి జిల్లా

# నేడు విద్యా సంస్థలకు సెలవు :: ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.

ములుగు సెప్టెంబర్ 1: భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థలకు ఈ నెల 2వ తేదీన (సోమవారం) సెలవును ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని విద్యా సంస్థలు విధిగా ఈ ఆదేశాలను పాటించాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశ్యంతో విద్యా సంస్థలకు ముందస్తుగానే సోమవారం సెలవు ప్రకటించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.



# శ్రీకృష్ణ పల్లకి ఉత్సవ ఊరేగింపు

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం

శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి దివ్య ఆశీస్సులతో ప్రబోధ సేవాసమితి - హిందూ జ్ఞాన వేదిక - త్రైత సిద్ధాంతం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, రామచంద్రపురం గ్రామం కొన్నే ఉపేందర్ నాగలక్ష్మి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో భాగంగా ఆదివారం రోజు పల్లకి ఉత్సవ ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ కృష్ణాష్టమి నుండి నేటి వరకు పందిరిలో పూజలు అందుకున్న శ్రీకృష్ణ భగవానులవారు ఈరోజు పల్లకిలో ముస్తాబై భక్తుల కోలాటాల మధ్యల ,సన్నాయిల తో , భగవద్గీత శ్లోకాలతో, జయ ద్వానాల మధ్యల రామచంద్రపురం పురవీధుల గుండా స్వామివారి ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. హిందూ జ్ఞాన వేదిక జనగామ కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీకృష్ణ భగవానుడు భగవద్గీతలో తెలిపిన రహస్యమైన విలువైన జ్ఞానాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకొని బుద్ధికి జ్ఞాన తేజస్సు కలిగించుకొని ఆ కృష్ణ పరమాత్మ లోనికి ఐక్యం కావాలని ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమం జనగామ, భువనగిరి, చేర్యాల కమిటీ సభ్యులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# భారీ వర్షాల దృష్ట్యా అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.
అతి భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రులు.
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.




ములుగు సెప్టెంబర్ 1: రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న అతి భారీ వర్షాల దృష్ట్యా అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అవసరమైన పునరవాసా చర్యలు పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఆదివారం ఖమ్మం నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి జిల్లా కలెక్టర్లతో అతి భారీ వర్షాలు దృష్ట్యా తీసుకుంటున్న చర్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పి శభరిష్ తొ కలసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో రాబోయే 48 గంటల పాటు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపినందున అధి కారులంతా అప్రమత్తతో, అందుబాటులో వుండాలని ఆదేశించారు.పంచాయితి రాజ్ అధికారులు గ్రామ పరిధిలో పురాతన, శిథిల భవనాలు, గోడలు కూలే పరిస్థితులు ఉన్నట్లైతే, వాటిని గుర్తించి నివాసితులను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. చెరువులు, వివిధ ప్రాజెక్టుల కాల్వలు నీటి నిల్వలు ఎప్పటికప్పుడు పరిశీలించా లని చెరువులు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. జిల్లా అధికారులు, తహసీల్దార్, ఎంపీడీవో, ఎంపిఓ లు భారీ వర్షాల నేపథ్యంలో హెడ్ క్వార్టర్ లో ఉండి సమన్వ యంతో పనులు చేయాలనీ, జిల్లా లో కంట్రోల్ రూంను ఏర్పాటు చేయాలని, ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో ఫోన్ నెంబర్లను విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. గ్రామాల్లోని లోతట్టు వంతెనల వద్ద నీటి ప్రవాహం ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తూ, నీటి ప్రవహం అధికమై నట్లయితే దారులను మూసివేసి బారికేడ్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కల్గకుండా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ పునరుద్దరణ చర్యలు వేగవంతంగా చేపట్టాలని, విద్యుత్ వైర్లు తెగి పడిపోయి నట్లయితే వెంటనే మరమ త్తులు చేయాలని ఆదేశించారు. భారీ వర్షాలు కురిసే నేపథ్యంలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని లోతట్టు ప్రాంతాల ను గుర్తించి, అక్కడ ప్రజలను తరలించేందుకు సమీపంలో క్యాంపులు ఏర్పాటు చేసేందుకు వీలుగా సంసిద్దంగా ఉండాలని ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో ఎలాంటి ప్రాణ, ఆస్థి, జంతు నష్టం వాటిల్లకుండా ఎప్పటి కప్పుడు అప్రమత్తంగా ఉంటూ అవసరమైన చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. పరిస్థితి మెరుగు పడేవరకు చెరువుల, వాగుల వద్ద చేపలు పట్టడానికి, స్నానాలకు అనుమతించవద్దని అన్నారు.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 425 7109, ఐటిడిఏ ఏటూరు నాగారంలో కంట్రోల్ రూమ్ సెల్ నె%శీ%. 6309842395. 08717-293246 ఏర్పాటు చేశామని తెలిపారు.జిల్లా లోని బోగత జలపాతం, లక్నవర%శీ%, రామప్ప సరస్సులు తదితర పర్యాటకప్రాంతాలను మూసివేసినట్లు తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డిఓ కె. సత్య పాల్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి విపత్తు లో ప్రజలు స్వీయ రక్షణ పాటించాలి: రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క.

భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: కే అనిల్ కుమార్, ములుగు.



ములుగు సెప్టెంబర్ 1:భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు స్వీయ రక్షణ పాటిస్తూ అప్రమత్తంగా అప్రమత్తంగా ఉండాలని , ముంపు ప్రాంతాలలో ఉండే ప్రజలు వెంటనే దగ్గరలోని సురక్షిత ప్రాంతాలకు ఎత్తైన ప్రదేశాలకు వెళ్లాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. ఆదివారం రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్., ఎస్పీ శభరిష్ లతో కలిసి గోవింద రావుపేట మండలంలోని, గుండ్ల వాగు, జంపన్న వాగు వరద ప్రవాహాన్ని, తాడ్వాయి మండలంలోని మొండ్యాల తోగు , జలగలంచవాగు, మేడారం జంపన్న వాగు వరద ప్రవాహాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి ధనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ, ములుగు జిల్లాలో 26 సెంటీమీటర్ల కు పైగా వర్షపాతం నమోద యిందని, ముఖ్యంగా మేడారం, తాడ్వాయి రహదారి పై గాలి వాన బీభత్సానికి సుమారు 200 చెట్లు ధ్వంసం అయ్యాయని మరికొన్ని చెట్లు రహదారికి అడ్డంగా పడిపోవడంతో రవాణాకు అంతరాయం ఏర్పడిందని వెంటనే జిల్లా కలెక్టర్ ఎస్పీ ఆధ్వర్యంలో చెట్లను తొలగించి రవాణాను పునరుద్ధరించడం జరిగిందని తెలిపారు. 2022 సంవత్సరంలో వచ్చిన గోదావరి వరదలను 2023 సంవత్సరంలో వచ్చిన జంపన్న వాగు వరదలను వాటి అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం వరదల వల్ల ఎలాంటి నష్టం వాటిల్లకూడదనే ఉద్దేశంతోనే రెండు నెలల ముందే జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆధ్వర్యంలో ముందస్తుగా అధికారులతో సమావేశాలను ఏర్పాటు చేసి అధికారులను అప్రమత్తం చేశామని, ప్రతి మండలానికి ఫ్లడ్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని దానిలో స్థానిక తహసిల్దార్ , సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఎంపీడీవో, ఇతర అధికారుల తో ఐదుగురు అధికారులతో కమిటీ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆధ్వర్యంలో వరద ప్రభావిత ప్రాంతాలలో ఐదుగురు సభ్యులతో ఏర్పాటు చేసిన కమిటీ స్థానిక గ్రామస్తులకు అవగాహన కల్పిస్తూ వరద ప్రవాహాన్ని గుర్తించేందుకు స్థానికంగా ఒక అధికారిని వాగు, తొగు ల మధ్య ఉంచమని ఇలాంటి ప్రమాదం వచ్చిన వెంటనే స్థానిక ప్రజలను కాపాడడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు.ములుగు జిల్లాలో పరిస్థితి అదుపులోనే ఉందని ముందస్తు ప్రణాళికల ద్వారా జిల్లా యంత్రాంగం అలర్ట్ గా ఉందని అందరూ బాగుండాలని కోరుకుంటున్నామని ప్రజలందరూ స్వీయ రక్షణ పాటించాలని కూలిపోయే ప్రమాదంలో ఉన్న గృహాల నుంచి ప్రజలు అధికారులకు సహకరిస్తూ ఖాళీ చేసి పునరావస కేంద్రాలకు తరలి వెళ్లాలని, వాగు ప్రవాహాలను తక్కువ అంచనా వేసి ఎవరూ కూడా దాటే ప్రయత్నం చేయకూడదని వాగుల వద్ద ఉండే అధికారులకు సహకరించాలని కోరారు.జిల్లాలో నార్లాపూర్ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి పిడుగు పడడం ద్వారా , కాలపల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి పశువుల కోసం వెళ్లి బురద గుంటలో చిక్కుకొని మృత్యువాత పడ్డారని వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు.భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం అన్ని జిల్లాలలోని పరిస్థితులను మానిటరింగ్ చేయడం జరుగుతుందని రెండు రోజుల క్రితం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఎస్పీ లతో సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని ఈరోజు కూడా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారని , ప్రకృతి విపత్తు సమయం లో రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో సహాయ సహకారాలు అందిస్తూ స్థానిక యువత రాజకీయ నాయకులు ప్రజా ప్రతినిధులు ప్రజల ప్రాణాలు కాపాడడంలో అండగా నిలవాలని కోరారు.ములుగు జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వలన వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయని కావున జిల్లాలోని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు వాగుల యొక్క వరద ఉధృతిని పరిశీలించి, ముందస్తు జాగ్రత్తలు తీసుకో వాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రజలందరూ అత్యవసర పరిస్థితి ఉంటేనే మాత్రమే బయటికి రావాలి అని, అలాగే విద్యుత్ స్తంభాలకు, విద్యుత్ తీగలకు దూరం పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ డాక్టర్ అలెం అప్పయ్య , డి.ఎస్.పి రవీందర్, తాడ్వాయి తహసిల్దార్ రవిందర్, జాతీయ రహదారి ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ భగవానుని ఊరేగింపు

ప్రజా గొంతుక/భువనగిరి



శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామివారి దివ్య ఆశీస్సులతో... భువనగిరి మండలం హనుమపురం గ్రామంలో శ్రీకృష్ణ భగవానుని ఊరేగింపు ఉత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఉత్సవ నిర్వాహకుడు బుచ్చిబాబు మాట్లాడుతూ ద్వాపరయుగంలో శ్రీకృష్ణ భగవానుడు భగవద్గీత చెప్పిన తర్వాత ఆయన గొప్పవాడని తెలిసి కొంతమంది జ్ఞానులు ఆయన పుట్టిన దినాన్ని ఉత్సవంగా నిర్వహించేవారు.



దేశములో మొట్ట మొదటి వీధి ఉత్సవం శ్రీ కృష్ణాష్టమి అని తెలియవలెను అని తెలిపారు. కలియుగం మొదట్లో ఎంతో గొప్పగా చేసుకునే కృష్ణాష్టమి పండుగ ఊరేగింపుకి పూర్వ వైభవం రావడానికి స్వామివారి ఆశీస్సులతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. గ్రామస్తులు కొబ్బరికాయల తో, పూలతో స్వామివారికి స్వాగతం పలికారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రబోధ సేవా సమితి భువనగిరి శాఖ అధ్యక్షుడు దేవేంద్ర, మరియు గ్రామస్తులు బాలమ్మ, వెంకయ్య, రాము, రాజశేఖర్, నారాయణ, లక్ష్మయ్య, కొండల్, మహేష్, జీవన్ , భాను, సాయి, జయమ్మ, శిరీష, శివ, బాలాజీ పాల్గొన్నారు

## ఘనంగా చాట తెప్పోత్సవం

ప్రజాగొంతుక
ప్రతినిధి
సెప్టెంబర్:01

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం హరిపిరాల గ్రామముల్ లో గత రాత్రి కురిసిన వర్షానికి చెరువు నిడదముతో మత్తడి పోయాడముతో గంగమ్మ తల్లి చల్లని ఆశీర్వద%శీ% గ్రామ ప్రజలపై ఉండాలనే స్థానిక మాజీ ఎంపిటిసి,మాజి సర్పంచ్ వల్లపు గోపమ్మ మల్లయ్య చాట తెప్పోస్తవని నిర్వహిచడము జరిగిందిఈ కార్యక్రమంలో గ్రామప్రజలు,రైతులు పలుగొన్నారు.



# ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకుడిపై "టాస్క్ ఫోర్స్ మరియు కేయూసి పోలీసుల ఉమ్మడి దాడులు"

-మోసపూరిత ఆటలకు ఆకర్షితులై నష్టపోవద్దు

-కష్టార్జితంగా సంపాదించిన డబ్బును పోగొట్టుకోవద్దు

-వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్

-స్వాధీనపర్చుకున్న వాటి వివరాలు:
1)10,200/-
%2) సెల్ ఫోన్- 01,
3) సట్టా/మట్కా లిస్ట్ -01.

**వరంగల్, సెప్టెంబర్ 01 (ప్రజా గొంతుక):**

వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్ ఆదేశాల మేరకు వరంగల్ టాస్క్ ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ ఆధ్వర్యంలో, తేదీ: 31-08-2024 న, జనగాని సురేష్ తండ్రి మొగిలి, అనే పాత సట్టా/మట్కా నెరస్తుడు సరస్వతి నగర్, గోపాలపూర్ లో అక్రమంగా ఆన్లైన్ లో సట్టా/మట్కా నిర్వహిస్తున్నాడనే నమ్మదగిన సమాచారం మేరకు, టాస్క్ ఫోర్స్ మరియు కేయూసి పోలీసులు సంయుక్తంగా దాడి నిర్వహించగా, అక్కడ జనగాని సురేష్ తండ్రి మొగిలి, వయస్సు:41 సంవత్సరాలు, %వాఎఎ%: ఆన్లైన్ సట్టా/మట్కా (ఏజెంట్) భీమారం, హన్మకొండ, కనిపర్తి (%ఎ%), కమలాపూర్ (%వీ%), హన్మకొండ జిల్లా అనే నిందితుడు సట్టా/మట్కాను అక్రమంగా నిర్వహిస్తుండగా పోలీసులకు పట్టుబడ్డాడు. నేర విధానం:అమాయకులైన దినసరి కూలీలు, ఆటో డ్రైవర్ లు, చిరు వ్యాపారాలు చేసుకునే వారికి సట్టా/మట్కా లో వాళ్లకు నచ్చిన సింగల్ డిజిట్ లేదా డబల్ డిజిట్ నెంబర్ ల పైన డబ్బు ను బెట్టింగ్ పెట్టడం వల్ల అట్టి నెంబర్ లకు సట్టా/మట్కా కి సంబంధించిన వెబ్ సైట్ లో వచ్చిన రిజల్ట్ ఆధారంగా ఎక్కువ డబ్బు సంపాదించవచ్చని నమ్మించి మోసం చేస్తూ.. వారి నుండి డబ్బులను తీసుకొని, సట్టా/మట్కా కమిషన్ ఏజెంట్ గా వ్యవహరిస్తున్నాడు. ఇదే క్రమంలో అతను సట్టా/మట్కా ఏజెంట్ గా వ్యవహరిస్తుండగా పట్టుబడ్డాడు. అట్టి నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించి, అతనిపై కేయూసి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినారు. గతంలో ఒకసారి ఇదేవిదంగా సట్టా/మట్కా కి ఏజెంట్ గా డబ్బులు వసూలు చేయగా అతనిపై కేయూసి పోలీస్ స్టేషన్ లో ఒక కేసు నమోదైంది. పోలీస్ వారి విజ్ఞప్తి: సట్టా/మట్కా, ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్, జూదం లేదా పేకాట మొదలగు వాటి ద్వారా తేలికగా డబ్బులు సంపాదించే వారి కంటే డబ్బులు పోగొట్టుకున్న వారే చాలా ఎక్కువ. ఇలాంటి మోసపూరితమైన ఆటలకు ఆకర్షితులై మీరు కష్టపడి సంపాదించిన డబ్బులు అనవసరంగా పోగొట్టుకోకండి. ఇటువంటి వాటికి బానిసలుగా మారకండి. ఒకవేళ ఈ గేమ్ లో డబ్బులు బాగా సంపాదించవచ్చు అనేది నిజమైతే, ఇట్టి గేమ్ కి ఏజెంట్ గా వ్యవహరించే వాళ్లు, వారే ఇటువంటి ఆటలు ఆడి డబ్బులు బాగా సంపాదించుకోవచ్చు. కానీ అలా చేయరు కానీ ఏజెంట్ గా మాత్రం వ్యవహరిస్తారు. ఎందుకంటే ఇందులో డబ్బులు రావని వాళ్లకు తెలుసు. కానీ ఏజెంట్ కి, నిర్వాహకులకు తప్పకుండా కమిషన్ వస్తుంది.కాబట్టి ఇది గమనించి మీ డబ్బులు వృధా చేసుకోకండి.ఇట్టి దాడులలో టాస్క్ఫోర్స్ ఏసిపి మధుసూదన్ ఆధ్వర్యంలోని ఇన్స్పెక్టర్ ఎల్ పవన్ కుమార్ %ం% టీం మరియు కేయూసి పోలీసులు పాల్గొన్నారు.

# అధైర్య పడొద్దు అండగా ఉంటాం

-భారీ వర్షాల నేపథ్యంలో తల్లడిల్లుతున్న ప్రజల కోసం నేనున్నానంటూ లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన

-మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు

-కాంగ్రెస్ శ్రేణులు సహాయక చర్యల్లో పాల్గొనాలని పిలుపు



**వరంగల్, సెప్టెంబర్ 01 (ప్రజా గొంతుక):**

వరదల వలన ముంపుకు గురైన బాధితులను తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని రెవెన్యూ సిబ్బందికి సూచించిన కొండా మురళీధర్ రావు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఆదివారం ఉదయం నుంచి మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ రావు వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని బిఆర్ నగర్, ఎం ఎన్ నగర్, ఎన్టీఆర్ నగర్, అండర్ బ్రిడ్జ్, తెలంగాణ కాలనీ, ప్రాంతాల్లో పర్యటించారు. భారీ వర్షాల పరిస్థితులలో ప్రజలందరూ.. అప్రమత్తంగా





ఉండాలని అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదని తెలిపారు. అతి భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని రోడ్లపై వరద నీటిని స్థానిక సంస్థ సిబ్బంది క్లియర్ చేయాలని విద్యుత్ సరఫరా త్రాగునీటి సరఫరా ఎప్పటికప్పుడు పునరుద్ధరణ చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. భారీ వరదలు వచ్చే నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పునరావాస కేంద్రాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. అతి భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అధికార యంత్రంగానికి సంపూర్ణంగా సహకరించాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, కార్పొరేటర్లు, పార్టీ శ్రేణులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సాహాయక చర్యల్లో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పోలీస్ బృందం, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బేడ బుడగ జంగాల కు నేనున్న అని హామీ ఇచ్చిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

విషయం తెలుసుకున్న సిరిపాటి వేణు బీబీజే నాయకులు,

వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టి కి ఫోన్లో సమాచారం తెలిపిన వేణు..
స్పందించిన ఎంఎల్ఏ...



**ప్రజా గొంతుక/ వేములవాడ**

ఎడతెరిపి లేకుండా శనివారం రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని నివాసమున్న బేడ బుడగ జంగాల కాలనీలోకి వర్షంపు నీరు ఉప్పొంగతో ప్రవహిస్తూ గుడిసెలు ఇళ్లల్లోకి నీరు నడుం మట్టికి రావడంతో గుడిసెల్లో ఉన్న నిత్యవసర సరుకులు దుస్తులు ఇతర సామాగ్రి పూర్తిగా తడిసి న విషయాన్ని ఫోన్ వాట్సాప్ ద్వారా తెలుసుకున్న బేడ బుడగ జంగాల నాయకులు సిరిపాటి వేణు,వెంటనే వేములవాడ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో చారవాణిలో సమస్యను తెలిపారు.ఆయన వెంటనే ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ , స్పందించి స్థానిక అధికారులతో బేడ బుడగ జంగాల స్థావరాల వద్దకు వెళ్లి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆయనతో జంగాలు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వేములవాడ పట్టణంలో ఉంటూ జీవిస్తున్నామని. చాలా సంవత్సరాల



నుండిఈసమస్యనుఎదుర్కొంటున్నామని ప్రభుత్వాలు మారిన నాయకులు మారిన మా సమస్యలు మారడం లేదని ఆవేదన వ్యక్తీ చేశారు. పిల్లలు వృదులు వర్షాకాలం వస్తే ప్రాణాలను గుప్పట్లో పెట్టుకొని ఎప్పుడు ఏమవుతుందో అని భయంతో బిక్కు బిక్కు మంటూ జీవిస్తున్నామని వాళ్ళ గోడు తెలిపారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సమస్యలను ఒకటొకటిగా పరిష్కరిస్తాం.

త్వరలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇల్లు లేని ప్రతి ఒకరికి ఆరు లక్షల రూపాయల చొప్పున ఇప్పిస్తామని హామీ ఇచ్చారు.

# పీ ఆర్ టి యు టి యస్ బచ్చన్నపేట మండల నూతన కార్యవర్గం ఎన్నిక

**ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం**



బచ్చన్నపేట పి అర్ టి యు టిఎస్ మండల సర్వసభ్య సమావేశం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బచ్చన్నపేట నందు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి గారు మరియు మండల నోడల్ అధికారి ఐ వెంకట్ రెడ్డి గారు మాజీ నోడల్ అధికారి శ్రీ డి వి యల్ యన్ మూర్తి గారు ఎన్నికల అధికారిగా శ్రీ పాషికంటి యాదగిరి గారు రాష్ట్ర నాయకులు మరియు జిల్లా నాయకులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సర్వసభ్య సమావేశ అనంతరం బచ్చన్నపేట మండల కమిటీ ఎన్నికలు నిర్వహించడం జరిగింది. మండల అధ్యక్షుడుగా శ్రీ రామావఝ్ఝల అనిల్, ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఇ సంతోష్ కుమార్ అసోసియేట్ అధ్యక్షులుగా జి.రవీందర్ రెడ్డి కార్యదర్శిగా ఎం నరేంద్ర చారి, మహిళా ఉపాధ్యక్షురాలుగా ఆర్ మంగ, మహిళా కార్యదర్శిగా ఎం కృష్ణ కళఎన్నికయ్యారు ఎన్నికల అనంతరం నిర్వహించిన సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ఉపాధ్యాయుల వెన్నంటే నిలిచి ప్రభుత్వంతో సంప్రదించి అన్ని రకాల సమస్యలు సాధించడంలో పి ఆర్ టి యు టి యస్ ముందుంటుందని, పిఆర్టియుకు ప్రాథమిక సభ్యుడే బలమని ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు పి ఆర్ టి యు లో సభ్యత్వం తీసుకోవడం ఒక వరంగా భావించాలని మొన్న జరిగిన ప్రమోషన్లు బదిలీలలో సుమారు పది సంవత్సరాల నుంచి ఎదురుచూస్తున్న బదిలీలు పదోన్నతులు ప్రభుత్వం నిర్వహించడం సహసోపేతమైన నిర్ణయం అని కొనియాడారు. అలాగే ఇంకా పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను వెంటనే విడుదల చేయాలని అలాగే మంచి ఫిట్మెంట్తో పిఆర్సిని ప్రకటించాలని ప్రభుత్వ ఉద్యోగుల ఉపాధ్యాయుల ఆరోగ్యాలను మెరుగుపరిచేందుకు హెల్త్ కార్డులను అమలు చేయించే బాధ్యత పి ఆర్ టి యు టి ఎస్ తీసుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బొంపల్లి సంతోష్ కుమార్,నిమ్మ రాంరెడ్డి,గట్టు రామ చంద్రం, బాల రాజు ,జి కేశవరావు, ఎం.ప్రభాకర్,చంద్రశేఖర్,వెంకటేశ్వర్లు,సారయ్య,శ్రీనివాస్ ,ముజీద్ మొదలగు వారు పాల్గొన్నారు

# పోచన్నపేటలో ఘనంగా పోచమ్మ బోనాలు

ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం లోని అన్ని గ్రామాల్లోనూ పవిత్ర శ్రావణ మాస చివరి బోనాలను ఆదివారం మహిళలు భక్తిశ్రద్ధలతో గ్రామదేవతలకు బోనాల మొక్కలు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా పోచన్నపేట లో రెడ్డి కుల సంఘం , రజక సంఘం , పెరక సంగం, ఎస్సీ కుల సంఘం ల మహిళలు ఇంటింటా భక్తిశ్రద్ధలతో డప్పు చప్పుల మధ్య ప్రధాన వీధుల గుండా శివసత్తుల విన్యాసాలతో మధ్య అంగరంగ వైభవంగా బోనాలు ఎత్తుకొని పోచమ్మ తల్లికి మహిళలంతా బోనాలు ఎత్తుకొని వరుస క్రమంలో గుడి చుట్టూ ప్రదర్శ చేసి గుడి ముందు బోనాలు దింపి అమ్మవారికి ఎదుట బోనాలు సమర్పించి తమ తమ మొక్కలను చెల్లించుకుని నైవేద్యం అప్పజెప్పారు.భక్తి శ్రద్ధలతో రెడ్డి సంఘం నాయకులు, మహిళలు యువకులు బంధుమిత్రులు పిల్లాపాపలతో చేరుకున్నారు. ప్రబందరికీ అంతా శుభమే కలగాలని మనసారా అమ్మవార్లను ప్రార్థిస్తున్నామన్నారు. గ్రామదేవతల బోనాలు మన సంస్కృతిక సాంప్రదాయానికి నిదర్శనం అని, పాడిపంటలతో ఆరోగ్య సిరితో భోగబాగ్యాలతో ఈ ప్రాంతం ప్రజలు,బోనాలతో బయలుదేరిన మహిళలను పోచమ్మ తల్లి మమ్మల్ని దీవించి చల్లంగా చూడాలని వేడుకుంన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కుల సంఘం నాయకులు సభ్యులు గూడ సిద్ధారెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దామొదర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, అంజిరెడ్డి, కృష్ణారెడ్డి, మధుసూదన్ రెడ్డి, జైపాల్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, యోగిశ్వర్ రెడ్డి, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**నీటి ప్రభావం ఉన్న పలు ప్రాంతాలను పరిశీలించిన సిఐ సాయి రమణ, ఎస్సై సతీష్**

**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం**



బచ్చన్నపేట మండలంలో కురుస్తున్న భారీ వర్షా లతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నర్మెట సీఐ సాయిరమణ, బచ్చన్నపేట ఎస్సై కంకాల సతీష్ అన్నారు. ఆదివారం రోజున ఎస్సై కం కల సతీష్ తో కలిసి పలు లోతట్టు ప్రాం తాలను, చెరువులు, కుంటలను, నీటి పరివాహక ప్రాంతాలను, వాగులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్లపై ఉన్న కల్వర్టుల వద్ద నీటి ఉధృతి ఎక్కువగా ఉంటే హెచ్చరిక బోర్డు లను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రైతులు విద్యుత్ స్తంభాల వద్దకు వెళ్లకూడదన్నారు. ఇళ్లలోతడి చేతులతో స్విచ్ బోర్డులను ముట్టుకోవడం లాంటివి చేయకూడదన్నారు. అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని ప్రయాణాలను సైతం వాయిదా వేసుకోవాలని సూచించారు. నీటి పరివాహక ప్రాంతాలు ఎక్కడెక్కడ ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. సహాయ చర్యలను చేయ డానికి అధికారులు 24 గంటలు అందుబాటులో ఉంటారని తెలిపారు.

# చెరువులు నిండడంతో రైతన్నల హర్షం

**రెండు పంటలకు సరిపడే నీరు చెరువులలోకి రావడం రైతన్నలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు**

**మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగని ఆంజనేయులు**



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగని ఆంజనేయులు పత్రిక ప్రకటన చేస్తు ఈ విధంగా అన్నారు. వాయుగుండం ప్రభావంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత రెండు రోజుల నుండి అధికంగా భారీ వర్షాలు కురవడంతో రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ వర్షాలతో చెరువులు కుంటలు వాగులు పొంగిపొర్లాడుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం కూడా రెండు పంటలకు సరిపడే నీరు చెరువులకు రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వర్షాకాలం లేదని బాధపడిన ఎంతోమంది రైతులు పంటలు వేయలేకపోయారు. ఇప్పుడు ఈ వర్షానికి చెరువులు నిండంతో రెండు పంటలు పండించుకోవచ్చు అని ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆంజనేయులు అన్నారు. ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతన్నలు వర్షాలు రావని అవస్థలుపడుతరని అన్నారు. కానీ నేడు అధికంగా వర్షాలు కురవడంతో ప్రతిపక్షం వాళ్ళ నోర్లు మూసుకొని పోయవని అన్నారు.